RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 213 పేజీలు:08 సోమవారం19 జనవరి 2026



# తలుపులు మూసుకొని కొట్టుకోండి

## మా మంత్రులను బద్నాం చేయొద్దు

ప్రజా గొంతుక డెస్క్ మంత్రులను బద్నాం చేస్తే సహించే ప్రసక్తే లేదని, మా మంత్రులపై వార్తలు రాసే ముందు తనను వివరణ అడగాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.గత ప్రభుత్వంలో రేషన్?కార్డు రావాలంటే ఉన్నవాళ్లలో ఎవరో ఒకరు చనిపోవాలనే పరిస్థితి ఉండేది. ఈ ప్రజాపాలనలో లక్షలాది రేషన్?కార్డులు పేదలకు అందించాం. గతంలో ఉచిత విద్యుత్?పై తొలి సంతకం చేసి రైతుల సమస్యలు తీర్చిన ఘనత వైఎస్సార్?దే.ఇప్పుడు పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్? ఇస్తున్నాం. బీఆర్?ఎస్? పేదవాడిపై కుట్ర చేసి.. ఇళ్లు ఇవ్వకుండా చేసింది. అందుకే పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్? ప్రభుత్వం తీసుకుందిరెండేళ్ల పాలనలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వలేదు. తప్పుడు ప్రచారం ద్వారా బీఆర్?ఎస్? నేతలు బలపడేలా చేయొద్దు.మీడియా వారి మధ్య గొడవలుంటే తలుపులు మూసుకొని కొట్టుకోండి. మా మంత్రులను బద్నాం చేయొద్దు. మంత్రులపై వార్తలు రాసే ముందు నా వివరణ అడగండి. మీడియాకు వివరణ ఇచ్చేందుకు నేను ఎప్పుడైనా సిద్ధంగా ఉంటా. మా మంత్రులపై వార్తలు వస్తే నా గౌరవానికి భంగం కలుగుతుంది. మంత్రులమంతా సమన్వయంతో పనిచేస్తున్నాం. వచ్చే పదేళ్లు కాంగ్రెస్సే అధికారంలో ఉంటుంది అని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు.



# దరఖాస్తు చేసుకోండి రేషన్ కార్డు ఇస్తాం...

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డు లేక ఇబ్బంది పడుతున్న అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ఏ ఒక్క పేదవాడు ఆహార భద్రతకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.



# మున్సిపల్ ఎన్నికలకు ఆమోదం

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫిబ్రవరిలో మున్సిపల్ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే జిల్లాల పునర్విభజనకూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు రిటైర్డ్జడ్జితో కమిషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది.

# ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా

ప్రజా గొంతుక డెస్క్ జెండా గద్దెలను ధ్వంసం చేయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.నువ్వు ముఖ్యమంత్రివా లేక ముఠా నాయకుడివా?" అని సూటిగా ప్రశ్నించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన అత్యున్నత రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి, నేరాలను, అసాంఘిక చర్యలను ప్రోత్సహించేలా మాట్లాడటం కనీసం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రితో పాటు హోంమంత్రి బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి.. కనీస సోయి లేకుండా ప్రతిపక్ష పార్టీ జెండా గద్దెలు కూల్చమని చెప్పడం ఆయన అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. గత పదేళ్లలో శాంతిభద్రతల నిర్వహణలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణలో, నేడు అరాచకానికి తలుపులు తెరిచే వారు అధికారంలో ఉండటం రాష్ట్రానికి పట్టిన దరిద్రమని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.



# సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు:




ప్రజా గొంతుక డెస్క్ దివంగత వైఎస్ రాజశేఖర్రెడ్డికి తాను సన్నిహితుడిని కావడం వల్లనే, కొందరు ఆయనపై ఉన్న కోపాన్ని తనపై చూపిస్తూ పత్రికల్లో తప్పుడు రాతలు రాస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు.లాంటి అసత్య ప్రచారాలకు తాను భయపడే వ్యక్తిని కాదన్నారు.తాను రాజకీయాల్లోకి వచ్చింది ఆస్తులు సంపాదించుకోవడానికో లేదా వ్యాపారాలు విస్తరించుకోవడానికో కాదని, కేవలం ప్రజా సేవ కోసమేనని తేల్చి చెప్పారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం19
జనవరి 2026



## జాతర బందోబస్తులో పోలీసుల సేవా శభాష్...

ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విశేష సేవలు..పోలీసులను సన్మానించిన ఆలయ ఈఓ కిషన్ రావు..ప్రజా గొంతుక భీమదేవరపల్లి:-హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా ఆదివారం స్వామివారి అగ్నిగుండాలతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి.. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విశేష సేవలను అందించిన పోలీసులను ఆలయ ఈవో కిషన్ రావు ఆదివారం సత్కరించారు.. ఈ సందర్భంగా పోలీసులను సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు..



## నందమూరి తారక రామారావు
### 30 వర్ధంతి సందర్భంగా ఇవే మానివాళులు

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 18 గార్ల బస్టాండ్ సెంటలో ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు,సినీ రంగంలో శిఖర స్థాయికి ఎదిగి, రాజకీయాల్లో ప్రజా నాయకుడిగా విశిష్ట గుర్తింపు పొందారు.తన అపార ప్రతిభ,ఆత్మనిబ్బరం, ప్రజాసేవా తపనతో సాధించిన విజయాలు ఆయన మరణానంతరం కూడా ప్రజల హృదయాల్లో వెలుగుతూనే ఉన్నాయనీ వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు భూక్య నాగేశ్వరావు, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు కోల కుమార్ గౌడ్,గార్ల మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ పల్లెపంగు నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ యాకుబ్ పాషా, సామాజిక ఉద్యమకారులు ఏసుమల్ల రాజశేఖర్, విశ్వబ్రాహ్మణ సంఘం మండల నాయకులు కాగితాల మహేందర్, యువ నాయకుడు కోల రిత్విక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



## పద్మశాలీల కులవంశం నూతన క్యాలెండర్ 2026 ఆవిష్కరణ

ప్రజాగొంతుక (పాపన్నపేట జనవరి 18 ) పాపన్నపేట చేనేత సంఘం వద్ద,ఆదివారం రోజునపద్మశాలీల కులవంశం నూతన క్యాలెండర్ 2026 ఆవిష్కరించడం జరిగిందిఈ కార్యక్రమంలో పాపన్నపేట మండలపద్మశాలి సంఘం అధ్యక్షులు వళ్ళందేశి శ్రీనివాస్, పాపన్నపేట పద్మశాలి కులస్థులు కొడుపాక శివశంకర్, పడిగే కృష్ణ, దాసరి శ్రీనివాస్, బద్దాపురం సంగమేశ్వర్, బీకొండ జోగయ్య, తూర్పు రాములు, పల్లె లక్ష్మణ్,మదనాల అరవింద్, బీకొండ కిరణ్,చామంతుల నాగరాజు,పడిగే శ్రీకాంత్,బద్దాపురం రాజు, పల్లె సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ గారి 30వ వర్ధంతి.



మర్రిగూడ మండల తె.దే.పా అధ్యక్షులు దోమల వెంకటయ్య యాదవ్.(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంమర్రిగూడ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా అంగరంగ వైభవంగా పూలమాలతో వర్ధంతిని చేసుకొని మర్రిగూడమండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు, అనాధలకు పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ, స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు 1983లో పార్టీ స్థాపించి తాలుకాలు తీసివేసి మండలాలను ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీ రామారావుది అని తెలిపారు. అదేవిధంగా ఎన్టీఆర్ సినిరంగ చరిత్రలో తెలుగు రాజకీయాలలో సృష్టించిన మహానుభావులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు . 30 సంవత్సరాల క్రితం ఈరోజు కి ఫలం మా తల్లితో పాటు తెలుగు తల్లి కన్నీరు కార్చిన రోజు తెలుగు ప్రజల ముద్దుగా నందమూరి తారక రామా అన్న, అని పిలుచుకునే శ్రీ నందమూరి తారక రామారావు గారు స్వర్గస్తులైన రోజు అకారణజన్మఋడు మళ్లీ తెలుగు ప్రజల కోసం పుట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.రాబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ పోటీచేసి,జెండా ఎగరవేస్తామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల తె.దే.పా.ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య, మర్రిగూడ మండలబీసీ సెల్ అధ్యక్షులు కాసర్ల అంజయ్య గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాములు, దేవరకొండ సత్తయ్య, వీరమల్ల మల్లేష్, బరిగల గణేష్, టి.వెంకటేష్ ,కే రాములు ,నగేష్ , ఏర్పులశివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మధిర లో తెలుగుతమ్ముళ్ల
### ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర టౌన్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామా రావు వర్ధంతిని పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.పార్టీ ఆఫీస్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి తదుపరి జిలుగుమాడు లోని విగ్రహానికి అనంతరం అంబేద్కర్ సెంటర్లోని విగ్రహానికి,చేకూరి రవి ఇంటివద్ద విగ్రహాని ఎన్టీఆర్ సర్కిల్ లోని విగ్రహనికి,పుల్లఖండ వారి వీధి లోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రా నాయకులు చేకూరి శేఖరబాబు మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్యదైవం ,ఎన్టీఆర్ కి ముందు తరవాత రాజకీయాలు అనిచెప్పుకోవాలి ప్రజలవద్దకు పాలన,కేగి బియ్యం 2రూపాయాలు,మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఎస్.సి ఎస్టీ బీసి వర్గాలకు రాజకీయ ప్రవేశం కల్పించడం,లాంటి అనేక ప్రజా ప్రయోజనాల కార్యక్రమాలు,చేశారని ఇప్పటి రాజకీయ పార్టీలు ఆకార్యక్రమాలకు పేర్లు మార్చి చేస్తున్నారని,ఆనాడు అన్న ఎన్టీఆర్,ఈ నాడు చంద్రబాబు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను,శాసించ గలుగుతున్నారు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్నిడి పుల్లారావు,మేడిపల్లి రాణి,చట్టు వెంకటేశ్వర్లు,చవాశివాజి,వంకాయలబాబు,మెడ వెంకటేశ్వర్లు,గద్దల ప్రకాశరావు వేల్పుల వెంకటేశ్వర్లు చెరుకూరి కృష్ణారావు,గడ్డం రమేష్,కోనేరు రాణి,పాశం రామనాథం వీరవల్లి కోటేశ్వరావు మైనీడు జగన్,జమ్ములకోటేద్వరావు,వాసిరెడ్డి నాగేశ్వరరావు,గడ్డం మల్లిఖార్జున,నాగులవంచ శ్రీనివాసరావు,మందడపు శ్రీను వి ఈశ్వరావు వూట్ల కృష్ణమూర్తి,పోతినేని కోటేశ్వ రావు కేశవపట్నం రామయ్య ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు
### తరలి వెళ్లిన మల్లారం కామ్రేడ్స్



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ సందర్భంగా మధిర మండలం మల్లారం గ్రామ లో మల్లారం సిపిఐ గ్రామ మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ మచ్చా హనుమంతరావు స్థూపానికి సిపిఐ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీటీసీ అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి ఏ ఐ ఎస్ యఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పరుచూరి రాము సిపిఐ మండల నాయకులు మచ్చ పద్మ ఆరో వార్డ్ మెంబర్ యంద్రతి కుటుంబరావు గ్రామ సహాయ కార్యదర్శి దాసరి ప్రకాష్ రావు గడేపల్లి వెంకటేశ్వరరావు సట్టు అశోక్ రెడ్ షర్ట్ జనసేవ దళ్ బృందం తదితరులు నివాళులర్పించి ఖమ్మం తరలి వెళ్లిన జనసేవ దళ్ బృందం.

## వంద పడకల హాస్పిటల్ ను ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిరలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క 100 పడకల హాస్పటల్ ను ప్రారంభించనున్న సందర్భంగా ప్రజాప్రతినిదులు సర్పంచులు వివిధ హొదాలో ఉన్నటువంటి నాయకులు ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు నాయకులు మండల ముఖ్య నాయకులు హాజరై మధిర ప్రజల చిరకాల వాంఛ అయిన వంద పడకలు ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా ఒక ప్రకటనలో తెలియజేసినారు

ఇట్లు

సూరం శెట్టికిషోర్
మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు
మిరియాల వెంకటరమణగుప్తా
పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు



## యువకుడి అభిమానం చాటుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 18 గార్ల మండల కేంద్రంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన చేశారు. అదేవిధంగా మేజర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.పేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం వెన్న అంటూ ఉండి ప్రభుత్వ ధ్యేయమే ప్రజల లక్ష్యంగా దీటుగా పని చేస్తుందని ప్రైవేట్ ఆస్పత్రిలో ఇటీవల చికిత్స చేసుకున్న లబ్ధిదారులకు సిఎంఆర్ రిలీఫ్ అండ్ చెక్కులను అందజేసి షాద్ ముబారక్,కళ్యాణ్ లక్ష్మి,పథకాలను తెలియజేస్తూ కళ్యాణ్ లక్ష్మికి నూతన వధూవరులకు తీపికపురు గా రెండు లక్షల రూపాయలు అందజేయనున్నదని తెలియజేశారు.అదేవిధంగా పూమ్య తండా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కోరం కనకయ్య ను సాళువతో సత్కరించి అభిమానం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో సాంఘిక తాసిల్దార్,శారద ప్రజా ప్రతినిధులు, గార్ల ఎంపీడీవో,మంగమ్మ గార్ల సర్పంచ్ పార్వతి,హథిరాం నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్లమూడి దుర్గాప్రసాద్, గుండా వెంకటరెడ్డి,తాడేపల్లి కృష్ణ గౌడ్, ముల్కనూరు సర్పంచ్ సిద్దబోయిన వెంకట్రావు, మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యల పాల్గొన్నారు. తమకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యేకు మరియు ప్రభుత్వానికి లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మీ వ్యాపారాల కోసం ప్రజల ఆరోగ్యాలు పాడు చేయొద్దు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు. ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ ,మునుగోడు: మునుగోడు:



నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం,ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి త నదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడు నియోజ కవ ర్గంలో మద్యం దుకాణాల (వైన్స్) సమయపాలనలో ఎమ్మెల్యే వి ధించిన ఆంక్షలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే తా జాగా మద్యం షాపుల వేళల్లో తా ను విధించిన నిబంధనల విషయం లో తన అభిమతాన్ని పునరుద్ఘా టించారు. ఆయన చేసిన తాజా వ్యాఖ్యలు మరో సారి వైరల్ అవు తున్నాయి.మునుగోడు నియోజకవర్గంలో కొ నసాగుతున్న మద్యం షాపుల స మయపాలన లో మార్పు ఉండబో దని మరోమారు స్పష్టం చేశారు. ఆ దివారం మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేని కలవ డానికి వచ్చిన కొంతమంది మద్యం వ్యాపారులతో మద్యం షాపుల స మయపాలన పై మధ్య నియంత్రణ పై వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు.మీ వ్యాపారాల కోసం ప్రజల ఆరో గ్యాలు పాడుచేయొద్దని, ఉదయం నుండి మద్యం తాగే విధానానికి స్వ స్తి పలికేలా మద్యం వ్యాపారులు త మ మైండ్ సెట్ మార్చుకోవాలని హి తవు పలికారు. మునుగోడు నియో జకవర్గంలో మద్యం షాపుల విష యంలో తాను తీసుకున్న నిర్ణయం లో ఎలాంటిమార్పు ఉండదన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే వైన్ షాపులు తెరుచుకోవాలని 6 గంటల తర్వాతే పర్మిట్ రూముల్లో అనుమతి ఉండాలని అన్నారు. అవసరమైతే నియోజకవర్గంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఇంకా పెంచుతామని, ఉదయమంతా పని చేసుకొని సాయంత్రం పూట మాత్ర మే తాగేలా మార్పు తీసుకొస్తున్నా మన్నారు.మద్యం విషయంలో తాము తీసు కొస్తున్న ఈ మార్పుకు ఇతర నియో జకవర్గాల నుండి మంచి నిర్ణయం అవలంబిస్తున్నారని ఫోన్లు వస్తు న్నాయని తెలిపారు. మద్యం విచ్చ లవిడిగా లభ్యం అవ్వడం వల్ల పను లు మానేసుకొని అదేపనిగా తాగు తూ చనిపోతున్న వాళ్ళ సంఖ్య పె రుగుతుందని, యువత మద్యానికి బానిసై పెడదొవ పడుతున్నారని గు ర్తు చేస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. యువత ఆలోచనలు మద్యం వైపు నుండి తమ వ్యక్తిగత అభివృద్ధి వై పు మళ్లిస్తూ గ్రామాలలో ఆరోగ్యకర మైన వాతావరణ నెలకొల్పడానికే ఈ ప్రయత్నం అన్నారు. ఎట్టి పరి స్థితులలో మునుగోడు నియోజకవ ర్గంలో మద్యం షాపుల సమయపా లనలోనూ మద్యం నియంత్రణ వి షయంలోనూ రాజీపడే ప్రసక్తే లేద ని మద్యం వ్యాపారులకు తెగేసి చె ప్పారు. దీంతో మద్యం వ్యాపారు లు మరోమారు ఖంగుతిన్నారు. చే సేది లేక అక్కడి నుంచి వెనుదిరిగారు.

# మన గుడికి మన అందరి బాధ్యత.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 18: మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో శ్రీ కోదండ రామాలయ దేవస్థానం గత కొన్ని సంవత్సరాలుగా శిధిలావస్థలో ఉన్న ఎవరు పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కావున గ్రామ ప్రజలందరూ మన గుడి మన అందరి బాధ్యతగా శ్రీ కోదండ రామాలయ దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకు రావాలని పిలుపు. ధూప దీప నైవేద్యాలకు నోచుకోని కోదండ రాముడు, పూజారి లేక, ఆలయ అభివృద్ధికి నోచుకోవడం లేదు. శ్రీ కోదండ రామాలయ దేవస్థానానికి తెలంగాణలోనే చిన్న భద్రాచలం గా పిలువబడుతుంది. కావున గ్రామ ప్రజలందరూ పార్టీలకు అతీతంగా, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఆలయ అభివృద్ధికి కృషి చేయగలరు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించండి.



# కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకున్న రాకేష్ రెడ్డి....

ప్రజా గొంతుక భీమదేవరపల్లి:- హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆదివారం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో రాకేష్ రెడ్డిని ఆశీర్వదించారు...



## ఆర్కే పురం డివిజన్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ,వర్ధంతి.

తెలుగుదేశం పార్టీ ఆర్కే పురం డివిజన్ మాజీ అధ్యక్షులు బొడ్డు నర్సింగ్ యాదవ్.ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ ,మునుగోడు. మునుగోడు నియోజకవర్గ సీనియర్ నాయకులు బొడ్డు నర్సింగ్ యాదవ్మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ టెలిఫోన్ కాలనీ కమాన్ఆధ్వర్యంలో ,శ్రీ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కే పురం డివిజన్ టిడిపి సీనియర్ నాయకులు బొడ్డు నర్సింగ్ యాదవ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజల మనసులో సినీ రంగంలో శిఖర స్థాయికి ఎదిగి ,19 83 తెలుగుదేశం పార్టీలో చేరి నందమూరి తారక రామారావు అత్యధిక విజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ తరపున ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందన్నారు. గెలిచిన వెంటనే రెండు రూపాయల కిలో బియ్యం మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ వర్గాలకు రాజకీయం కల్పించడం , తాలుకాలు తీసేసి మండలాలు ,డివిజనల్ , గ్రామాలలో సర్పంచులను ,ఎంపీటీసీలను, జడ్పీటీసీలకు ఎలక్షన్లు,ఏర్పాటు చేయడం మొదలుపెట్టారు.ఎన్నో త్యాగాలు చేసిన ఘనత స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు దేనిని అన్నారు. ఈ కార్యక్రమంలో బేతే జగదీశ్వర్ రెడ్డి ,ఆర్కే పురం సీనియర్ నాయకులు ఎండి జాంగిర్ ,శ్రీనివాస్ ,ఎమ్మెస్ రావు ,వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్ ,నగేష్ ,దామోదర్, హరికోటేష్, శ్రీనివాసరావు ,సరూర్నగర్ డివిజన్ నాయకులు విజేందర్ సత్తయ్య ,లోకేష్ ,ఈశ్వరమ్మ స్వర్గీయ నందమూరి తారకరామారావు అభిమానులు ఎందరో పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ క్రికెట్ కప్ విజేతగా ముల్కనూర్ సీనియర్ టీం...

ప్రజా గొంతుక భీమదేవరపల్లి:- హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఫైనల్ మ్యాచ్ ముల్కనూర్ సీనియర్ డ జూనియర్ మధ్య జరగగా సీనియర్ జట్టు విజేతగా విజేతగా నిలిచింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ ముల్కనూర్ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి పాల్గొన్నారు.. అనంతరం అనిల్ యాదవ్ మాట్లాడుతూ విజేతలకు బహుమతిని పెద్ది వసంత ట్రస్ట్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ద వెంకటనారాయణ అందించారని, విజేతకు ప్రైజ్ మనీ ముత్యం అశోక్ యాదవ్, రన్నర్ ఆఫ్ టీంకు ప్రైజ్ మనీ శ్రీరామ చంద్రశేఖర్ గుప్తా అందించారని పేర్కొన్నారు.. మొత్తం మండలంలో 26 జట్లు పాల్గొనగా ప్రతి క్రీడాకారుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మంగళపల్లి సర్పంచ్ దప్పు శ్రీను, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప, ముత్యం అశోక్ యాదవ్, హరికృష్ణ యాదవ్, పోగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...



# చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ

## ఆధ్వర్యంలో పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన గ్రామ శాఖ అధ్యక్షులు బక్క కిషన్ ,ప్రధాన కార్యదర్శి తీగుళ్ల బాలరాజు గ్రామ సర్పంచ్ తీగుల చంద్రయ్య ,ఉప సర్పంచ్ గడ్డం సత్తయ్య మాజీ సర్పంచ్ తిగుళ్ల పెంటయ్య, బక్క శ్రీనాథ్, మాజీ వార్డు సభ్యులు చెక్కయాదయ్య, బక్క బిక్షం , దోర్నాల శ్రీనివాస్ మాజీ మార్కెట్ డైరెక్టర్ బక్క నరసింహ పార్టీ సీనియర్ నాయకులు తీగుళ్ల లక్ష్మయ్య, ఊదరి రమేష్, రామచంద్రం, కృష్ణ, రాజు,జగన్,వెంకటేష్ , నరసింహ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బానోత్ అర్జున్ బాబుకు ఓయూ

## డాక్టరేట్ అభినందించిన డిప్యూటీ సీఎం



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తెలంగాణ ఉద్యమకారుడు,టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బానోత్ అర్జున్ బాబు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో డాక్టరేట్ పట్టా సాధించారు.వివరాలలోకి వెళ్తే ఓయూ ప్రొఫెసర్ స్మిత సాంబ్రాణి పర్యవేక్షణలో "కంపేరేటివ్ స్టడీ ఆఫ్ ఆన్లైన్ అండ్ ఆఫ్లైన్ షాపింగ్: ఏ కేస్ స్టడీ ఆఫ్ హైదరాబాద్,తెలంగాణ" అనే అంశంపై అర్జున్ బాబు చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది.ఖమ్మం జిల్లా కస్నాతండాకు చెందిన అర్జున్ బాబు,మొదటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాడు.డిగ్రీ వరకు ఖమ్మం జిల్లాలో చదివి,ప్రతిష్టాత్మక జీఫీఖ యూనివర్సిటీలో వీదీూ సీటు సంపాదించాడు.అనంతరం ఓయూలో పీహెచ్డీ సీటు సాధించిన అర్జన్ బాబు ఒకవైపు పరిశోధన కొనసాగిస్తూనే మరోవైపు తెలంగాణ విద్యార్థి ఉద్యమంలో మమేకమయ్యారు.విద్యార్థి దశ నుండే తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఆయన,నిబద్ధత కలిగిన కాంగ్రెస్ కార్యకర్తగా రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర'లో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు (4080 కి.మీ) పూర్తిస్థాయిలో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం పొందాడు.తన ఎదుగుదలకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి,తన తల్లిదండ్రులకు మరియు గురువులకు అర్జున్ బాబు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.చదువుతో పాటు సామాజిక బాధ్యతలోనూ ముందుండటం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అర్జున్ బాబును ప్రశంసించారు.

# బిల్లుపాడు లో ఘనంగా ఎన్టీఆర్

## వర్ధంతి నిర్వహించిన టీడీపి నాయకులు,

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం



బిల్లుపాడు గ్రామం లో గల టీడీపీ దిమ్మె వద్ద ఆదివారం ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు పూలమాలవేసి టిడిపి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. జక్కంపూడి చంద్రశేఖర్,ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు నారపోగు ప్రసాద్,జక్కంపూడి చంద్రశేఖర్మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవ పతాకం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు మహా నాయకుడు ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించడం జరిగింది. తారక రాముడు పోషించిన పౌరాణిక పాత్రల ఫోటోలను ఇళ్లల్లో పెట్టుకొని ప్రజలు దేవుడిగా పూజిస్తుండటం ఎన్టీఆర్ కి మాత్రమే దక్కిన అరుదైన వరం. మీరు భౌతికంగా దూరమై ఇన్నేళ్లయినా తెలుగు వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అన్న ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమం లో వేముల గోవిందు, జక్కంపూడి రమేష్,నాగేశ్వరావు పులపాల కృష్ణయ్య, రామకృష్ణ, కోటయ్య, కృష్ణయ్య, కృష్ణ, రాజేష్, మహేష్, మస్తాన్, సుబ్బారావు,టీడీపీ మండల నాయకులు.రామయ్య,. వెంకటేశ్వర రావు, కంత్రి, మహేష్, ప్రసాద్,నాయకులు . నాగయ్య, రాము, నరసింహారావు, నాగేశ్వరావు.లక్ష్మయ్య , శేషయ్య,టీడీపి కార్యకర్తలు ఎన్టీఆర్ , జక్కంపూడి అభిమానులు ఎన్టీఆర్అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం19
జనవరి 2026

# ఎన్నికల కోసం కాదు మధిర ప్రజల కోసం పని చేయండి



పోతినేని సుదర్శన్..ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సమావేశం స్థానిక బోడెపుడి భవన్ నందు పాపినేని రామ నర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ మధిర పట్టణ ప్రాంత ప్రజలంతా తీవ్రమైన ఇబ్బందులతో సతమతమవుతుంటే పరిష్కరించాల్సిన అధికార పార్టీ నాయకులు పట్టనట్లుండి నేడు మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రజలపై ఎక్కడి లేని ప్రేమను పలకబోస్తూ హడావిడి చేయడం మరలా ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రజలను గాలికి వదిలేయడం పరిపాటిగా మారిందని అన్నారు. నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ వంద పడకల హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఇంతకాలం సమయం ఎందుకు పట్టిందో సరైన సమాధానం బట్టి విక్రమార్క చెప్పగలరా? పట్టణంలో సందు గొందులలో ధ్వంసమైన రోడ్లకు నేడు తాత్కాలికంగా చేసిన మరమ్మత్తులను ఇంతకాలం వరకు ఎందుకు చేయలేదు చెప్పగలరా? ఎన్నికల ముందు మధిర పట్టణంలో మీరు ఇచ్చిన హామీలు రైతుల సాదా బైనామాలు కూలీలకు వంద రోజుల పని మధిర పట్టణంలో ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు ,మహిళలకు నెలకు 2500? విలేకరులకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇతర సదుపాయాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు అన్ని నీటి మీద రాసిన రాతల మాయమైపోయాయి. నేడు మళ్లీ మధిర మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో ప్రజలను ప్రసన్నం చేసుకోవడం కొరకు ఇచ్చిన హామీలను మరిపించే విధంగా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టడం ఎన్నికలు అయిపోయిన వెంటనే పనులను అటక ఎక్కించడం ప్రజలు తమ అనుభవం ద్వారా గుర్తించారు. కాబట్టి పదేపదే ఉచిత హామీలను ప్రజలు నమ్మరని గమనించిన అధికార పార్టీ నాయకులు ఆగ మేఘాల మీద సిపిఎం చేసిన ఆందోళనలకు స్పందించి దిగిరాక తప్పలేదని అన్నారు. మధిర పట్టణంలో ఇప్పటికే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని దశల వారి ఆందోళనలు నిర్వహించడం జరిగింది. రైతుల రుణమాఫీ చేయాలని సాదా బయినామాలు సమస్య పరిష్కరించాలని. చిల్లర వర్తకుల సమస్యల పరిష్కరించాలని ప్రభుత్వం వారిని గుర్తించాలని ఆందోళన నిర్వహించడం జరిగిందన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై స్పందించే సిపిఎం పార్టీని రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో మధిర మున్సిపాలిటీ ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ డివిజన్ కార్యదర్శి మదపల్లి గోపాలరావు మాట్లాడుతూ సిపిఎం పోరాట ఫలితమే::100 పడకల హాస్పిటల్ ప్రారంభం చేయడం సిపిఎం చేసిన సంతకాల సేకరణ నిరసన దీక్షలు ప్రజలతో నిర్వహించిన పాదయాత్ర కారణంగా 100 పడకల హాస్పటల్ ప్రారంభించక తప్పని రాజకీయ పరిస్థితులు ఏర్పడడం వల్ల ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. సందుల్లో గందుల్లో యుద్ధ ప్రాతిపదికన గుంటలు పూడ్చే ప్రక్రియ సిపిఎం ఆందోళన ఫలితమే అని అన్నారు.ఎంప్లాయిస్ కాలనీ ముస్లిం కాలనీ హనుమాన్ కాలనీ లు ప్రజల పడుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ స్వయంగా వచ్చి నిధులు కేటాయించి పరిష్కారానికి హామీ ఇచ్చి వెళ్లడానికి పనులు జరగడానికి సిపిఎం చేసిన పోరాటమే కారణమని అన్నారు. పట్టణంలో పలు సమస్యలపై ఆందోళన నిర్వహించి సమస్యల పరిష్కారంలో ముందుండే సిపిఎం ను ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు డివిజన్ నాయకులు శీలం నరసింహారావు మందా సైదులు దొండపాటి నాగేశ్వరరావు బట్టు పురుషోత్తం పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి నాయకులు వత్సవాయి జానకి రాములు బంధం శ్రీనివాసరావు తెలాకుల శ్రీనివాసరావు టీఎస్ కళ్యాణ్ వేల్పుల భద్రయ్య ఓట్ల శంకర్రావు ఇతర నాయకులు పాల్గొన్నారు.




## వెంకట్రామయ్యకు నివాళులర్పించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సర్పంచ్ గొడ్ల ప్రభాకర్.....

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామంలో కాట్రాల వెంకట్రామయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం వెంకట్రామయ్య దశదిన కార్యక్రమం తిమ్మారావుపేట గ్రామం వారి గృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై వెంకట్రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు.అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్,ఆ పార్టీ సీనియర్ నాయకులు సుంకర రోశయ్య,నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, లక్ష్మణ్,నరేష్ తదితరులు ఉన్నారు.



## తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్ : సండ్ర వెంకట వీరయ్య

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేశారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత , సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు అన్నారు. ఈరోజు ఎన్టీఆర్ గారి 30 వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ సినీ, రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఆయన బతికే ఉంటారని చెప్పారు. సినిమాల్లో ఎవరూ చేయని పాత్రలు ఎన్టీఆర్ చేశారని గుర్తుచేశారు. ప్రతిపాత్రలోనూ పరకాయ ప్రవేశంతో నటనలో ఎన్నో ప్రయోగాలు చేశారని చెప్పారు. టీడీపీని స్థాపించి సంచలనం సృష్టించారని, కొంతమందికే పరిమితమైన రాజకీయ రంగాన్ని అందరికీ చేర్చారని అన్నారు. బడుగు, బలహీనవర్గాలకు చేయూత అందించారన్నారు. నేను తెలుగువాడిని అని ప్రతి ఒక్కరూ గర్వించేలా చేశారని చెప్పారు.

## తల్లాడ లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించిన టీడీపి నాయకులు



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ కల్లూరు మెయిన్ రోడ్ లో గల టీడీపీ దిమ్మె వద్ద ఆదివారం ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలవేసి టిడిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.తల్లాడ సర్పంచ్ పెరిక.నాగేశ్వరావు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా టీడీపీ మండల నాయకులు ధూపాటి భద్రరాజు,కూచిపూడి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవ పతాకం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు మహా నాయకుడు ఎన్టీఆర్ గారి 30 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించడం జరిగింది. తారక రాముడు పోషించిన పౌరాణిక పాత్రల ఫోటోలను ఇళ్లల్లో పెట్టుకొని ప్రజలు దేవుడిగా పూజిస్తుండటం ఎన్టీఆర్ గారికి మాత్రమే దక్కిన అరుదైన వరం. మీరు భౌతికంగా దూరమై ఇన్నేళ్లయినా తెలుగు వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అన్న ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమం లో తల్లాడ సర్పంచ్ పెరిక.నాగేశ్వరావు, టీడీపీ మండల నాయకులు కొమ్మినేని.రామయ్య, ధూపాటి భద్ర రాజు,కూచిపూడి. వెంకటేశ్వర రావు, రావూరి. రావి ప్రసాద్,నాయకులు గుండ్ల. నాగయ్య, దగ్గుల.శ్రీనివాస రెడ్డి,కొమ్మినేని. రాము, నరసింహారావు,వడ్డే నాగేశ్వరావు, గరిక.వేంకటేశ్వర్లు,చల్లా. నాగయ్య, బిరెడ్డి.మల్లారెడ్డి, కటమనేని.సీతారామయ్య, విలసాగరం.లక్ష్మయ్య (పెద్దబ్బాయి),టీడీపి కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శాలువాతోసత్కరించిశుభాకాంక్షలు తెలిపిన ఆకుల ఇంద్రసేనారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) మునుగోడు ఎన్నికల సమన్వయ కర్త దండు మల్కాపురం మాజీ సర్పంచ్ పబ్బురాజు గౌడ్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు పుట్టిన రోజు సందర్భంగా సందర్భంగా ఇరువురికి క్యాంప్ కార్యాలయం లో శాలువాలతో సత్కరించి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి

## మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30 వ వర్ధంతి



ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) చౌటుప్పల్ మండల కేంద్రంలోనీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి నీ పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళిలు అర్పించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ,స్వర్గీయ నందమూరి తారక రామారావు 1983లో పార్టీ స్థాపించి అధికారంలోకి రాగానే పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసినం మండలాలను ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీ రామారావుది అని తెలిపారు. అదేవిధంగా ఎన్టీఆర్ సీనిరంగ చరిత్రలో తెలుగు రాజకీయాలలో సృష్టించిన మహానుభావులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు.రాబోయే మున్సిపాలిటీ ,జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీచేసి,జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమాన్లో నల్ల పర్వతాలు ఉపాధ్యక్షులుమారగోని అశోక్ గౌడ్ ,వర్కాల వెంకటేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ,గుమ్మడి అంజిరెడ్డి తడక కోటేశ్వర్ బొంగు బాదుషా గౌడ్ పోలోజు గోవిందా చారి గోసుకొండ వెంకటేష్ యు శ్రీను గౌడ్ చిట్కా అశోక్ గౌడ్బోదుల గణేష్ఉపేందర్ చారి అంతటి కృష్ణయ్య సిగ్గిరెడ్డి సురేందర్ రెడ్డి బిగ్గి మహేష్ శివగోని రమేష్ గౌడ్ చిన్నం కృష్ణ గుర్రం నరసింహ గుర్రం కృష్ణ ముమ్మడి లింగాచారి బొడ్డు రాందాసుప్రచార కార్యదర్శి కృష్ణ తేజయాట వెంకటేష్ కొండూరు నరసింహముత్యాల పాపిరెడ్డి కందకట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ కేజీ వీల్స్ తో రోడ్డు పై నడిపితే కఠిన చర్యలు.

ప్రజ గొంతుక (జనవరి 18) కాల్వ శ్రీరాంపూర్ : మండలం లోని మల్యాల గ్రామంలో కేజీవిల్స్ ట్రాక్టర్ తో రోడ్డుపై వెళుతు,బిటి రోడ్డు ధ్వసం చేస్తూ వెళుతున్న ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకుని,ట్రాక్టర్ నడుపుతున్న వ్యక్తి మాతంగి హరీష్ పై తదుపరి చర్యలు కొరకు, తహసీల్దార్ బైండోవర్ చేయడం జరిగింది అని ఎస్ ఐ వెంకటేష్ తెలిపారు. కేజీ వీల్స్ ట్రాక్టర్ రోడ్డుపైన నడుపుతూ కనిపిస్తే కఠిన చర్యలు తీసుకోబడుతాయని అనిఎస్ ఐ అన్నారు.



## గుండెపోటుతో సీనియర్ పాత్రికేయుడు మృతి పరామర్శించిన ప్రజాప్రతినిధులు



కాల్వ శ్రీరాంపూర్,(జనవరి18)ప్రజా గొంతుక:కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఉషన్నపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు బాలే శివప్రసాద్ గుండెపోటుతో మృతి చెందాడు.మండల కేంద్రంలో శనివారం అస్వస్థతకు గురికావడంతో స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు.అనంతరం కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.బాలే శివప్రసాద్ మృతి వార్త తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీపీ నూనెటీ సంపత్,ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు,చేతి ధర్మయ్య, కార్యక్రమాల సర్పంచులు ఉపసర్పంచ్, ప్రజాప్రతినిధులు,జర్నలిస్టులు,మాజీ ప్రజాప్రతినిధులు,సర్పంచులు, అధికారులు,నాయకులు శివప్రసాద్ భౌతిక దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్)ప్రతి అమావాస్య ఆదివారం పురస్కరించుకొని చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ముందు అన్న ప్రసాద వితరణ జరిగినది ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున అన్నదానం చేయడము చౌటుప్పల్ మండలం ఆర్య సంఘ సభ్యులందరికీ ఎంతో సంతోషంగా ఉన్నదని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ అన్నారు.అలాగే తమ సంఘం తరఫున ప్రతి అమావాస్య రోజున బస్టాండ్ వద్ద అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోసోమవారం సత్తయ్య కామిశెట్టి చంద్రశేఖర్ తడకమళ్ళ శ్రీనివాస్ కాంసెట్టి భాస్కర్ దాచేపల్లి శ్రీనివాస్ మంచి కట్టి రమేష్ నీలా రమేష్ నీల సత్యనారాయణ ఊర కృష్ణమూర్తి సింగిడికొండ శీను సాయి గట్టు వినోద్ మరి అలా కనకయ్య తాటిచెట్టు వెంకటేశ్వర్లు వి శోభన్ బాబు సతీష్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

# పబ్బు రాజుగౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు



నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్ ) చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో మల్కాపూర్ మాజీ సర్పంచ్ నేతాజీ యువజన సంఘం మాజీ అధ్యక్షులు పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ తెలిపారు. పబ్బు రాజు గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశి అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపామని వారు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా వేడుకున్నారు.ఈ జన్మదినం వేడుకల్లో సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్, నేతాజీ యువజన సంఘ సభ్యులు ఈడ్దుల మస్తాన్ బాబు యాదవ్, ఈడ్దుల ఇంద్రసేన,గుండ్ల అశోక్ సుక్క కృష్ణ నెళ్ళికంటి హరిప్రసాద్ ఈడ్దుల బాబు,దౌడి వేంకటేష్ ఈడ్దుల కేశవ్,ఎల్లంకి సురేష్,బుర్ర శివ కుమార్,కంచర్ల మధుసూదన్ దౌడి లింగస్వామి,రాచర్ల సందీప్, ఈడ్దుల పరమేష్,బుర్ర విజయ్ దౌడి సురేందర్,గుండ్లలింగస్వామి చందుపట్ల సాయి నేత,దౌడి రాజేష్,పక్కీరు ప్రభాకర్ రెడ్డి,బుర్ర శ్రీకాంత్,పెంబళ్ళ శ్రీకాంత్ సిల్వేరు సాయి,ఈడ్దుల నరేష్ ఈడ్దుల రాజేష్,ఈడ్దుల వంశీ,కంచర్ల నవీన్ రెడ్డి, తిరమలేష్, సాయికిరణ్, ముదిగొండ చింటు,తదితరులు పాల్గొన్నారు

# మరాఠీ కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.






వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 18 జనవరి 2026. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం సాదిరెడ్డిపల్లి గ్రామంలో,చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ మాజీ ఎంపీటీసీ అమ్మ సుమలత రాజేష్ గారి తండ్రి మరాఠి కొమురయ్య గారు ఇటీవల మృతిచెందగా , వారి స్వగ్రామం సాదిరెడ్డిపల్లి కి హాజరై , కొమురయ్య గారి చిత్రపటానికి పూలమాలవేసి , నివాళి అర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ,మాజీ ఎంపీపీ మాజీ జడ్పీటీసీ,నెక్కొండ మండల సీనియర్ నాయకులు,చెన్నారావుపేట మండల పార్టీ బాధ్యులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కుమార్దీపక్కుమార్చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ




ప్రజాగొంతుక భీమారం మండల ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: మంచిర్యాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ యాదవ్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ మరియు జాయింట్ కలెక్టర్ చంద్రయ్య లని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా షాలువాతో సన్మానించారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ లు కలెక్టర్ దీపక్ కుమార్ జాయింట్ కలెక్టర్ పి చంద్రయ్య తో కలిసి క్యాలెండర్ ఆవిష్కకరణ చేశారు.జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం చాలా బాగా గొల్ల కురుమల కోసం అభివృద్ధి కృషి చేస్తూ అహర్నిశలు శ్రమిస్తూ వున్నారు నిరుపేదలకు సహాయం అందిస్తున్నారు అందుకోసం ప్రత్యేకంగ అభినందనలు తెలియజేస్తున్నాము అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చెగొండ రాజన్న యాదవ్, మంచిర్యాల్ నియోజకవర్గ అధ్యక్షులు మారం రఘు యాదవ్, జిల్లా నాయకులు మద్దె చెరాలు యాదవ్, చెన్నూరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మెండే మల్లేష్ యాదవ్, భీమారం మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వార్డు సభ్యులు దారవెణ తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షులు కేశవేణి సత్యనారాయణ యాదవ్, కోటపల్లి మండల అధ్యక్షులు మద్దూరి గట్టన్నా యాదవ్, మందమరి మండల అధ్యక్షులు సంధవేణి మల్లేష్ యాదవ్, కొమురయ్య యాదవ్, చెవ్వ శివా యాదవ్ కత్తర్ల సాగర్ యాదవ్, నర్రా శ్రీనివాస్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన లక్ష్మీనరసింహ స్వామి జాతర.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 18: మెదక్ జిల్లా. శివంపేట మండలం,సికింద్లపూర్ గ్రామంలో స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు ఆదివారం రోజున మౌని అమావాస్యలు పురస్కరించుకొని జరిగిన జాతర వేడుకల్లో నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిలి సునీతా లక్ష్మారెడ్డి పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించే జాతరను ప్రారంభించడం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మూడు నెలల పాటు ప్రతి ఆదివారం రోజున జాతర ఉత్సవాలు జరుగుతూ ఉంటాయని ఆలయ పూజారి ధనుంజయ శర్మ తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, నాయకులు,కార్యకర్తలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ని కలిసిన బండారి గంగాధర్.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 18 :మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన పిలుట్ల గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బీసీ బీసీ బిడ్డ,ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ కృష్ణ పక్ష ఆదివారం మాఘ అమావాస్య పురస్కరించుకొని పుణ్యక్షేత్రమైన నిజాంబాద్ జిల్లా బాసర గోదావరి నదిలో స్నానాన్ని ఆచరించి కొలుదూరినటువంటి అమ్మవారు శ్రీశ్రీశ్రీ బ్రహ్మ స్వరూపిణి సరస్వతి దేవి అమ్మవారిని దర్శన భాగ్యం చేసుకొన్న ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్. అలాగే జన్నెపల్లి గెస్ట్ హౌస్ లో మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బీసీ నాయకులు బండారి గంగాధర్, రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్,నరేష్,బిజిఆర్ యువసేన అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కుమ్మరి నాగరాజు, బండారి ప్రవీణ్, బండారి సాయి కిరణ్ తదితరులు పెద్దలు పాల్గొన్నారు.



# మీ వ్యాపారం కోసం ప్రజల ఆరోగ్యాలు పాడు చేయొద్దు

నియోజకవర్గంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెంచుతాం ఉదయం నుండి తాగే విధానానికి స్వస్తి పలికేలా మద్యం వ్యాపారులు తమ మైండ్ సెట్ ను మార్చుకోవాలి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం శాసన సభ్యులు ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) మునుగోడు నియోజకవర్గంలో కొనసాగుతున్న మద్యం షాపుల సమయపాలన లో మార్పు ఉండదని మరోమారు స్పష్టం చేశారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ని కలవడానికి వచ్చిన కొంతమంది మద్యం వ్యాపారులతో మద్యం షాపుల సమయపాలన పై మధ్య నియంత్రణపై వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు. మీ వ్యాపారాల కోసం ప్రజల ఆరోగ్యాలు పాడుచేయొద్దని, ఉదయం నుండి మద్యం తాగేవిధానానికి స్వస్తి పలికేలా మద్యం వ్యాపారులు తమ మైండ్ సెట్ మార్చుకోవాలని హితవు పలికారు.మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపుల విషయంలో తాను తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదన్నారు.మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే వైన్ షాపులు తెరుచుకోవాలని 6 గంటల తర్వాతే పర్మిట్ రూముల్లో అనుమతి ఉండాలని అన్నారు. అవసరమైతే నియోజకవర్గంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఇంకా పెంచుతామని, ఉదయమంతా పనిచేసుకొని సాయంత్రం పూట మాత్రమే తాగేలా మార్పుతీసుకొస్తున్నామన్నారుమద్యం విషయంలో తాము తీసుకొస్తున్న ఈ మార్పుకు ఇతర నియోజకవర్గాల నుండి మంచి నిర్ణయం అవలంబిస్తున్నారని ఫోన్లు వస్తున్నాయని తెలిపారు. మద్యం విచ్చలవిడిగా లభ్యం అవ్వడం వల్ల పనులు మానేసుకొని అదేపనిగా తాగుతూ చనిపోతున్న వాళ్ళ సంఖ్య పెరుగుతుందని, యువత మద్యానికి బానిసై పెడదొవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత ఆలోచనలు మద్యం వైపు నుండి తమ వ్యక్తిగత అభివృద్ధి వైపు మళ్లిస్తూ గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణ నెలకొల్పడానికే ఈ ప్రయత్నం అన్నారు.. ఎట్టి పరిస్థితులలో మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపుల సమయపాలనలోనూ మద్యం నియంత్రణ విషయంలోనూ రాజీ పడే ప్రసక్తే లేదని మద్యం వ్యాపారులకు తెగేసి చెప్పారు.

# కబడ్డీ క్రీడాకారుడికి సన్మానం



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:18 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్థానిక హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామానికి చెందిన తగుళ్ల కార్తీక్ అనే విద్యార్థి నేషనల్స్ అండర్ 17 అండర్ అండర్ 19 మరియు సబ్ జూనియర్స్ కబడ్డీ నేషనల్ ఆడిన సందర్భంగా సన్మానించడం జరిగింది తగుళ్ల కార్తీక్ గతంలో హాలియా పాఠశాల యందు పదవ తరగతి చదివి ఉన్నందున వారి ఉపాధ్యాయులైన షేక్ షర్ఫుద్దీన్ విద్యార్థికి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది షర్ఫుద్దీన్ మాట్లాడుతూ కార్తీక్ భవిష్యత్తులో గొప్ప విజయాలను సాధించాలని ఆకాంక్షించారు... కార్తీక్ వ్యాయామ గురువైన రాము ని కూడా ఈ సందర్భంగా వీరు సన్మానించారు



# గార్ల మండలంలో శ్రీరామ దండు 108 కమిటీ ఆధ్వర్యంలో అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 18 అమావాస్య అన్నదానం జరిగినది.గార్ల తూర్పు అంజనేయ స్వామి ఆలయం,పుట్టకోట కోదండరామ ఆలయం మరియు అంబేద్కర్ నగర్ శ్రీ సీతారామ ఆలయాల"ఈ సందర్భంగా శ్రీరామదండు108కమిటి సభ్యులు కోదుమురి.రాకేష్ మరియు కట్టా.రమేష్ మాట్లాడుతూ మన సనాతన ధర్మంలో మనల్ని విడిచి వెళ్ళిన మన పితృదేవతల పేరు మీద అమావాస్య రోజున అయినా అన్నదానం చేయాలి అని, దీనివల్ల మనకు మనముందు తరాల వారికి పీతృదేవతల ఆశీస్సులు లభిస్తాయి అని తెలిపారుఇలాంటి మహెూన్నతమైన కార్యక్రమానికి సహకారం అందించిన దాతలకు స్వీకరించిన భక్తులకు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం19 జనవరి 2026

# ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి







ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి....ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ నా రాజకీయ ప్రయాణంలో మొదటి సారి మధిర కు వచ్చాను కొండబాల కోటేశ్వర్రావు తరపున ప్రచారానికి వచ్చా నాడే మా మాజీ ఎంపీ మల్లు అనంతరాములు స్వగ్రామం స్నానాల లక్ష్మీపురం వెళ్లాను ఈ జిల్లాకు వచ్చిన ప్రతిసారి మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.ఈ రోజు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఇద్దరిని గుర్తుంచుకోవాలి.ఈ రోజు అన్న మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతి పేదల కళ్లలో ఆనందం చూడాలనే లక్ష్యంతో రెండు రూపాయల కిలో బియ్యం ప్రవేశపెట్టారు.ఇప్పుడు ప్రతి ఒక్కరు కడుపు నిండా తినాలనే లక్ష్యంతో ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నాం గతంలో ఎవరైనా చనిపోతేనే మరొకరికి కార్డు ఇచ్చేవారు ఇప్పుడు మేము అడిగిన ప్రతి ఒక్కరికి కార్డు ఇస్తున్నాం ఇంకా ఎవరైనా పేదలు ఉంటే కార్డులు ఇస్తాం కడుపు నిండా తినే అవకాశం ఇవ్వాలి అప్పుడే ఎన్టీ రామారావుకి సరైన నివాళి ఎన్టీఆర్ చంద్రబాబులతో పనిచేసిన వాళ్ళు, వారి అభిమానులు ఈ జిల్లాలో ఉన్నారు.ఆ పార్టీని లేకుండా చేయాలని చూసిన బీఆర్ ఎస్ నాయకులను అధికారానికి దూరంగా ఉంచాలి ఆ పార్టీ గద్దెలు కూలాలి ఉచిత విద్యుత్ అందజేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిది గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరుతో పేదలను దగా చేసింది.రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లను కొనసాగిస్తున్నాం ఇందిరమ్మ ఇళ్లను ఈ జిల్లాలోనే ప్రారంభించాను.పేదలకు మేలు చేసే ప్రయత్నం చేస్తుంటే మారీచులు సుబాబుడు ప్రయత్నిస్తున్నారు.రాక్షసుల కుల గురువు శుక్రాచార్యుడు లా ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఉండి కుట్రలు చేస్తున్నారు.మారీచులు.సుబాబులు అసెంబ్లీకి వస్తున్నారు రెండు మీడియా సంస్థల పోరులోకి మమ్మల్ని లాగవద్దు మరోసారి మారీచుడు, సుబాబుడికి అవకాశం ఇవ్వవద్దు నా మంత్రులు ఎమ్మెల్యేలపైనా ఏవైనా అపవాదులు వస్తే నా దృష్టికి తీసుకురండి అనుభవజ్ఞుడైన మంత్రి తుమ్మల సలహాలు చూసుకుంటున్నాం మంత్రి పొంగులేటి మేడారం పనులు త్వరితగతిన చేయిస్తున్నారు.మేం అంతా కలిసి పనిచేస్తున్నాం గతంలో అన్ని పత్రాలను ఒక్క ముఖ్యమంత్రి పోషిస్తూ ఏకపాత్రాభినయం చేశారు. సింగరేణి మైన్స్ లో 100 శాతం అర్హులకే ఇస్తాం ఖమ్మం జిల్లా ప్రజలు తెలివైన వారు అందుకే 2014, 2018 2023 ఎన్నికల్లో బీఆర్ ఎస్ కి ఒక్కో సీటు ఇచ్చారు.పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలు ఇచ్చారు. బీజేపీ ని మీరు ఎప్పుడు దగ్గరకు రానీయలేదు బీజేపీ పై మీరు కొనసాగిస్తున్న నిషేధాన్ని కొనసాగించండి భద్రాచలం రాముడిని గత ముఖ్యమంత్రి మోసం చేశారు.మేము భూ సేకరణ చేశాం భద్రాచలం ఆలయాన్ని అయోధ్య ఆలయంలా నిర్మిస్తాం మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు ఇవ్వండి వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే అని నాటి ముఖ్యమంత్రి అంటే ఇప్పుడు సన్నవడ్లు వేయండి బోనస్ ఇస్తామని మంత్రులు ఉత్తమకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు అంటున్నారు.మేం వచ్చాక 70 వేల ఉద్యోగాలు ఇచ్చాం.ఉద్యోగ పత్రాలు ఇచ్చేటప్పుడు వారి తల్లిదండ్రులను పిలిచాం ఆడ బిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం అవకాశం కల్పించడంతో పాటు 1000 బస్సులకు యజమానులు చేశాం.ఆడ బిడ్డలకు సున్నా వడ్డీ నిధులు త్వరలోనే విడుదల చేస్తాం రుణమాఫీ చేయడంతోపాటు బోనస్ ఇస్తున్నాం. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం.కుల గణన చేపట్టాం.మనం చేసిన పనితోనే మోదీపై ఒత్తిడి పెరిగి జన గణన లో కుల గణన చేపడతామని ప్రకటించారు.రెండేళ్లలోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం ప్రారంభించాం అమరావతికి గ్రీన్ ఫీల్డ్ నిర్మిస్తున్నాం.వాడో వీడో వస్తానని చెబుతున్నారు.వాళ్లు వచ్చేది లేదు వచ్చినా ఓటేసేవాళ్ళు లేరు.పదేళ్లు టీడీపీ పదేళ్లు కాంగ్రెస్ పదేళ్లు బీఆర్ ఎస్ పాలించాయి మనం 2023 లో అధికారంలోకి వచ్చాశ్2033 వరకు అధికారంలో ఉంటాం అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు మంత్రులు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మరియు జిల్లా అధికారులు వివిధ హోదాలలో ఉన్నా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్న పబ్బు రాజుగౌడ్

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) జన్మదిన సందర్భంగా మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్న మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్



# శ్రీ స్వయం శ్రీకృష్ణ స్వామి దేవస్థానం యందు అన్నదాన కార్యక్రమం

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం యందు అన్నదాన కార్యక్రమం ప్రతి అమావాస్య శనివారం రోజున ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. అలాగే దేవాలయ చైర్మన్ ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్నదా తల నుండి ఇచ్చిన అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేస్తున్నారు . సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌ కర్యం కలగకుండా మరియు అన్ని దానాల కన్నా అన్నదానశీగొప్ప అని భావించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు.అన్నదాత: పుట్ట సవరన్న గద్వాల్ పట్టణ వాస్తవ్యులు స్వామివారికి ఇచ్చిన మొక్కు చెల్లించు కున్నారు.ఈ కార్యక్రమంలోఅర్చకులుకృష్ణయ్య,పాండు స్వామి,అన్నదాన కమిటీ సభ్యులు,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంఘాలను అభివృద్ధి చేయాలి



– ధరూర్ మండల్ సీసీ రాములు జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండ లంలోని నెట్టెంపాడు గ్రామంలో సీసీ రాము లు ఆధ్వర్యంలో నెట్టెంపాడు గ్రామంలో దివ్యాంగుల సంఘాలు కొత్త సంఘాలు మూడు మరియు పాత సంఘం ఒకటి ప్రారంభించడం జరి గింది.ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్– కురువ మాబాన్న,వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ఉపా ధ్యక్షులు బి.కే.నర్సింహులు,వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా మహిళా అధ్యక్షు రాలు బిసమ్మ,వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర సీనియర్ నాయ కురాలు వడ్ల మంజుల, గ్రామ పెద్దలు దివ్యాంగులు మరియు బికే నర్సింలు అలాగే.. సి సి రాములు రాష్ట్ర నాయకు రాలు మంజుల మాట్లా డుతూ..వికలాం గుల హక్కుల చట్టం 2016 గురించి మాట్లాడడం జరిగింది. మరియు దివ్యాం గు లను కించపరిచిన బాధపెట్టిన మోసం చేసిన కొట్టినా తిట్టినా (92 సెక్షన్) కింద శిక్షతోపాటు జరిమా నాలు కూడా ఉంటా యని తెలియపరిచారు.అనంతరం సంఘాలలో ఉన్న మహిళలకు గ్రామ సర్పంచు కురువ మాబన్న చేతుల మీదుగా చీరల పంపిణీ చేయడం జరిగింది.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర.



హాజరైన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 18: మెదక్ జిల్లా. శివంపేట మండలం,సికింద్లపూర్ గ్రామం సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా శనివారం ఆదివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ పూజల్లో ముఖ్య అతిథిగా నర్సాపూర్ ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఆవుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులతో హాజరయ్యారు. దేవస్థానంలో ప్రత్యేక అభిషేకాలు, లక్ష్మీ నరసింహ దర్శనం, హోమాలు, భక్తి గీతాలు వంటి పూర్వ సంప్రదాయమయిన అనుష్టానాలు జరగడంతో పాటు పెద్ద సంఖ్యలో స్థానికులు మరియు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.పూజ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూడా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.పులిమామిడి నఅబశ్రీశ్రీవీన్ గుప్తా,మాధవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డిఇలాంటి పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రాధాన్యతను ఇచ్చి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా కార్తీకమాసం అంశాలు ఆధ్యాత్మికంగా ప్రజలకు తెలియజేయడం, సాంప్రదాయ పూజల ప్రాతినిధ్యం చేయడం అనే ఉద్దేశ్యంతో పార్టీ నాయఅబశ్రీశ్రీకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ గ్రామాల సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజెపి కార్మిక రైతు వ్యతిరేక విధానాలను ప్రతిగటించాలి.



గార్ల బయ్యారం ప్రజాగొంతిక ప్రతినిధి జనవరి 18 కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బి జె పి అహంభావతో రైతు,కార్మికులకు నష్టం చేకూర్చి కార్పొరేట్ సంస్థలకు లబ్ది చేకూర్చే విధంగా రూపొందిస్తున్న చట్టాల్ని ప్రతిఘటించాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు.ప్రజా వ్యతిరేక విధానాలను నిలువరించాలని కోరుతూ సి ఐ టి యు,వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘాల ఆధ్వర్యంలో సాగుతున్న జీప్ జాతా ఆదివారం బయ్యారం చేరుకుంది.ఈ సంధర్భంగా మండల కేంద్రంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన అనంతరం సుందరయ్య స్మారక స్థూపం వద్ద నంబూరి మదు అద్యక్షతన జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ నిత్యం పేదల,రైతుల సంక్షేమంటూ జపిస్తున్న బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని,ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం కోసం కుట్రలు చేస్తుందని విమర్శించారు. అదేవిధంగా విద్యుత్ సవరణ బిల్లు తో రైతులకు ఉచిత కరెంటు అందకుండా చేస్తుందని ఆరోపించారు. కార్పొరేట్ వ్యక్తుల కనుసన్నలలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం వారికి లాంబం చేకూర్చే చట్టాలు చేస్తున్నదని అన్నారు. ఈ చట్టాల్ని నిలువరించక పోతే రైతులు,కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందనీ ,రానున్న రోజుల్లో జరిగే పోరాటాల్లో ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో నాయకులు అల్వాల వీరన్న,గునిగంటి రాజన్న, కందునూరి శ్రీను, రాజమౌళి,సుధాకర్,వెంకన్న, మండా రాజన్న, అంగి రేకుల నాగేశ్వరావు, వల్లాల వెంకన్న,చంటి,మోహన్,పురుషోత్తం తదిత రులు పాల్గొన్నారు.

# శ్రీ బగలాముఖి శక్తి పీఠం అమావాస్య ప్రత్యేక పూజలు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 18: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో అనతి కాలంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ భగలాముఖి శక్తిపీఠ అమ్మవారి దేవాలయంలో మాఘ అమావాస్య పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన పూజారి శ్రీశాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో హోమము,అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆలేస్ తలదాత పబ్బ స్వరూప రమేష్ గుప్తా దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాలోని నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలు అమ్మవారి నామస్వానాలతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ బగలాముఖి ఆలయ ట్రస్ట్ సభ్యులు ప్రముఖ సంఘ సేవకులు శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మరియు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్, పీఎంజి యువసేన సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# క్రీడలు మనప్రాంతానికి గౌరవం తెస్తాయి మోడీ జయమ్మ కృష్ణయ్య

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 18:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పోరండ్ల గ్రామంలో.. గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ కృష్ణయ్య ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది.. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... క్రీడలు ఆయా ప్రాంతాలకు ఎంతో గౌరవాన్ని వన్నెను చేకూర్చుతాయని ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని తెలియజేశారు 18-01-26 నుండి 21-01-26 వరకు యొక్క క్రికెట్ టోర్నమెంట్ జరగనున్నట్టుగా తెలియజేస్తూ గెలుపొందిన వారికి మంచి బహుమతులు ఇవ్వబోతున్నట్టుగా తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్. వార్డు సభ్యులు. గ్రామ పెద్దలు యువకులు , పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వెనిగండ్ల గ్రామంలో కొప్పోలు స్వర్ణ లత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:18 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం వెనిగండ్ల గ్రామంలో కొప్పోలు స్వర్ణ లత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ముగ్గుల పోటీల విజేతలకు మొదటి బహుమతి కొప్పోలు స్వర్ణ లత ఇవ్వడం జరిగింది రెండవ బహుమతి ముదిగొండ ఏడుకొండలు సి ఆర్ పి ఎఫ్ జావాన్ ఇవ్వడం జరిగింది మొదటి విజేత ముదిగొండ్ల వాణి రెండవ విజేత ముదిగొండ్ల మనీషా మూడవ విజేత చిట్టిమల్ల కవిత విజేతలుగా నిలిచారు ఈ కార్యక్రమంలో వెనిగండ్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# పబ్బు రాజుగౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన బాలరాజు

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్ ) బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో దండు మల్కాపురం మాజీ సర్పంచ్ మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ జన్మదిన సందర్భంగా వారిని పూలమాలతో మరియు శాలువాతో ఘనంగా సన్మానించిన చౌటుప్పల్ మండలం చిన్న కొండూర్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి తీగుల బాలరాజు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ సీనియర్ నాయకులు మోగుదాలవ్ రమేష్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ గడ్డం సత్తయ్య ,గ్రామశాఖ సభ్యులు చెక్క శంకర్ తదితరులు పాల్గొన్నారు



# మారుమోగిన కొమురవెల్లి.

ప్రజా గొంతుక కొమురవెల్లి : డబ్బుచప్పుల దరువులు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, భక్తుల జయజయ ద్వానాలతో మల్లన్న నామస్మరణతో కొమురవెల్లి గుట్టలు ప్రతిధ్వనించాయి. ప్రముఖశైవక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామికి సంక్రాంతి పండుగ తర్వాత మొదటి ఆదివారం కావటంతో జాతర బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. ఉగాది పర్వదినం వరకు జాతర ఉత్సవాలు కొనసాగుతాయి. యాదవుల ఆడబిడ్డ అయినా గొల్ల కేతమ్మను మల్లన్న స్వామి వివాహమాడిన సందర్భంగా మొదటి ఆదివారం హైదరాబాద్ నుంచి పెద్ద సంఖ్యలో యాదవులు తరలివచ్చి మల్లన్నకు పట్నాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే బోనాలు కూడా సమర్పిస్తారు. అందుకే ఈ ఆదివారాన్ని పట్నం వారంగా పిలుస్తారు. మల్లన్న సోదరి అయిన ఎల్లమ్మకు, మల్లన్నకు మట్టి పాత్రలో బోనం సమర్పించడం ఆనవాయితీగా చేయడం. పచ్చ రంగులతో పట్నంను సమర్పించి అనంతరం స్వామివారిని దర్శించుకుంటారు. ఆలయ ప్రాంగణంలో గంగరేణి చెట్టు వద్ద భక్తులు, యాదవ పూజారులచే పంచవర్ణాలతో పట్నాలు రచింప చేసి మొక్కులు గా తీర్చుకుంటారు. స్వామి వారి ధర్మదర్శనానికి ఆరు గంటల సమయం పడుతుందని శీఘ్రదర్శనానికి నాలుగు గంటల సమయం పడుతుందని ఆలయ వర్గాలు తెలిపాయి. మొదటి ఆదివారం కావటం తో స్వామివారిని సుమారు 50 వేలకు మందిపైగా దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. 450 మందితో పోలీస్ బందోబస్తు...ప్రముఖశైవక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని లష్కర్ వారంగా పిలుచుకునే మొదటి ఆదివారం రోజున దాదాపు 450 మంది బందోబస్తు నిర్వహించారు. పార్కింగ్ ప్రదేశాల్లో గాను, ఆలయ ముఖమండపం వద్ద, కోనేరు వద్ద, క్యూలైన్ల దగ్గర, గంగరేని చెట్టు దగ్గర ఇతరత్రా సమీపాల్లో అన్ని రకాల పోలీస్ టీమ్స్ హుస్నాబాద్ ఎసిపి సదానందం ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



# మండల వ్యాప్తంగా ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ పలుచోట్ల అన్నదాన కార్యక్రమం. బోనకల్ న్యూస్ జనవరి 18 : నటసార్వభౌమ పద్మశ్రీ అవార్డు గ్రహిత స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి వేడుకలు మండల వ్యాప్తంగా తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. పలు గ్రామాల్లో ఆయా గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జెండా ఆవిష్కరణ చేసి, పులిహోర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ తెలుగువారి గుండెల్లో నిలిచిపోతారని, ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నందమూరి సత్యనారాయణ మైనేని రవికుమార్,సాధినేని హనుమంతరావు, కొంగర జగన్, మరీదు బరకయ్య, కట్టా శైలజ,తుళ్లూరు కొండలరావు, వనమా హరిబాబు,బండి రామారావు గంగుల శీను తూము పురుషోత్తరావు, పాటిబండ్ల సుబ్బారావు మందడపు రామారావు కరివేద కనకరావు, సంద్ర ప్రసాద్,మామిళ్ళ నరసింహారావు, బంధం రంగయ్య దుగ్గీ భద్రయ్య, బోళ్ల వీరబాబు,రావూరి రామయ్య, గుడారి వెంకయ్య, పంజి దాసు, కోట గురవయ్య కంచేటి వెంకటేశ్వర్లు, మామిళ్ళ నరసింహ రావు, మామిళ్ళ కొండలరావు కొమ్మినేని వెంకటేశ్వరరావు, గంగూరి రాఘవరావు, తాటి బద్రి,మల్లెబోయిన శేఖర్,చింతల లక్షణ, జిడుగు శ్రీను,రావుట్ల వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.



# కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఏనుగుల రాకేష్ రెడ్డి.

ప్రజా గొంతుక కొమురవెల్లి :బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలుచెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమాలకు, జాతరలకు, ఉత్సవాలకు తెలంగాణ గడ్డ పెట్టింది పేరు. తెలంగాణ రాష్ట్రంలో అనునిత్యం ఎక్కడో ఒకచోట ఉద్యమం, ఉత్సవం, జాతరలు జరుగుతుంటాయి. ఈ మట్టిలో పుట్టిన ప్రతి ఒక్కరూ భగవంతుడికి ప్రేమ,నమ్మకంతో కూడినిన కృతజ్ఞతతో మొక్కులు,చెల్లించుకుంటారని గుర్తు చేశారు. గంగరేగు చెట్టుకింద వేసే పెద్ద పట్నం తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా అని, బండ సొరికల్లో వెలసిన బండారు మల్లన్న సుధిమాను గుండు తెలంగాణ ప్రజల ఆత్మ విశ్వాసానికి, తెగింపుకు నిలువుటద్దం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కొమురవెల్లి సర్పంచ్ ఆంజనేయులు, గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, ఉప సర్పంచ్ కిరణ్, రాజేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు, స్థానిక నాయకులు ఆకుల రాజేష్ గౌడ్ కర్క మహేందర్ రెడ్డి. తాంద్ర అంజనేయులు. పండగ రమేష్ దేవయ్య, చింతం శ్రీను, చిర్ర సుమన్ గౌడ్, రవీందర్ రెడ్డి, సుకాంత్, గువ్వ రాజేష్, పురుషోత్తం యాదవ్, కార్తీక్ రెడ్డి, అఖిల్ రెడ్డి, పాదం వినయ్, నవీన్ రెడ్డి, పిన్నింటి విజయ్, వంశీ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకధారి ఎన్టీఆర్‌కు నివాళులు-ఈ పద్మారావు కాపు.

((ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 19:)కారణజన్ముడు,యుగపురుషుడు,పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాము. సినీ వినీల ఆకాశంలో ధృవతారగా వెలిగి,రాజకీయ రంగంలో అజేయుడిగా నిలిచిన అన్న ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని విశ్వవేదికపై నిలబెట్టిన మహానేత. కిలో రెండు రూపాయల బియ్యం పథకం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు విద్యుత్, మండల వ్యవస్థ ద్వారా స్థానిక స్వపరిపాలన, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రాయలసీమకు సాగు--తాగునీటి ప్రాజెక్టులు వంటి అనితరసాధ్యమైన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన నాయకుడు ఎన్టీఆర్. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఆయన ఆశయాలు నేటికీ ప్రజలకు మార్గదర్శకం. అన్న ఎన్టీఆర్ వేసిన బాట అనుసరణీయం, ఆయన సేవలు చిరస్మరణీయం. -- పద్మారావు కాపు



# సీపీఐ శతాబ్ది ఉత్సవాల సభకు తరలిన చేర్యాల నాయకులు.

ప్రజా గొంతుక చేర్యాల : సీపీఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్సార్అండ్ బీజీఎన్ ఎస్ఆర్ కళాశాల మైదానంలో జరిగే సిపిఐ వందేళ్ల ఉత్సవాల బహిరంగ సభకు ఆదివారం చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్ మిట్ట మండలాల నుండి వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు. భారతదేశ గడ్డపై కమ్యూనిస్టు పార్టీకి వందేళ్ల సుదీర్ఘమైన పోరాటాల చరిత్ర సిపిఐ కి మాత్రమే దక్కిందన్నారు. రాబోయే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలను పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఈ సభలు ఎంతగానో దోహదపడతాయని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. ఈ సభలకు ఐదు లక్షల మంది కార్యకర్తలు, 40 దేశాల అగ్ర నాయకులు, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. తరలి వెళ్లిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, వలబోజు నరసింహాచారి, కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, సుకోజు రజిత, కత్తుల జానకి, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, ఎగుర్ల ఎల్లయ్య, బంగారు ప్రేమ్ కుమార్, జి. నర్సయ్య, సత్తయ్య, మల్లేశం, నర్సిరెడ్డి, యాదగిరి, శ్రీకాంత్, మహేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30 వ వర్ధంతి.

నివాళులర్పించిన జిల్లా సీనియర్ నాయకులు జంగం నాగేష్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 18: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జంగం నాగేష్. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు 1983లో పార్టీ స్థాపించి అధికారంలోకి 9 నెలల్లోనే రావడం జరిగిందని, పటేల్,పట్వారి వ్యవస్థను రద్దు, చేసి మండలాలను ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్టీఆర్ సీనియర్ రంగ చరిత్రలో తెలుగు రాజకీయాలలో ప్రభంజనం సృష్టించిన రాజకీయ నాయకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు.



# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన రామరాజు

గజ్వేల్ జనవరి 18 ( ప్రజా గొంతుక ) శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో తాలూకా స్థాయి పోస్టల్ ముగ్గుల పోటీలు నిర్వహించారు. గత 24 సంవత్సరాల నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ముగ్గుల పోటీలో 536 మంది మహిళలు పాల్గొన్నారని సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు ప్రథమ బహుమతి సి హెచ్. రమ్య, ద్వితీయ బహుమతి కవిత, తృతీయ బహుమతి అర్చన లకు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ఆదివారం నాడు రామకోటి కార్యాలయంలో అందజేశారు. మరో 50 మందికి కన్సోలేషన్ బహుమతులు కూడా అందించారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఎంట్రీకి కూడా బహుమతి ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ.... తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ముగ్గురు ఉన్నాయన్నారు ప్రతి మహిళ కూడా తనదైన శైలిలో ముగ్గులు వేసి కలర్స్ తీర్చిదిద్దడం మరియు సంక్రాంతి సంబంధించిన ముగ్గులు వేయడం తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా తీర్చిదిద్దారన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం19 జనవరి 2026



## మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న సిహెచ్ యాదయ్య

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 18:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన.. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మాట్లాడుతూ... మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగిందని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజల పట్ల ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నట్టుగా తెలియజేశారు.. జడ్పిటిసి ఎంపిటిసి స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ నాయకులు అందరూ సిద్ధం కావాలని ఈ యొక్క సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరిగింది



## అఖిలపక్షం బంద్ సంపూర్ణం

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 18 గార్ల మండల పరిధిలోని దుబ్బగూడెం వద్ద ప్రభుత్వం తలపెట్టనున్న లింక్ కెనాల్ నిర్మాణాన్ని రద్దు చెయాలని కోరుతూ మున్నేరు జల సాధన కమిటి పిలుపుతో మండల ప్రజలు వర్తక వాణిజ్య సముదాయాలు హెూటల్స్ ఆదివారం సంపూర్ణ బంద్ పాటించాయి. బంద్ లో భాగంగా రైతులు అఖిలపక్షంనాయకులు మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు తమ ప్రాణాలైన ఇస్తాం. కానీ లింక్ కెనాల్ నిర్మాణాన్ని కొనసాగించమని నెహ్రూ సెంటర్ లో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మంత్రులు పోంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం గార్ల మండలంలోని పాఖాల ఎటి నీళ్ళను లింక్ కెనాల్ ద్వారా పాలేరుకు తరలించాలని చూడటం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. గార్లను ఎడారి చేసి పాలేరుకు నీళ్ళు తరలించడం ఎంత వరకు సమంజసమని ఎద్దేవా చేశారు. గార్లతో పాటు కారేపల్లి డోర్నకల్ బయ్యారం, కామేపల్లి మండలాలకు త్రాగునీరు, సాగునీరు అందించే మున్నేరు ప్రాజెక్టు నిర్మించాల్సిన మంత్రులు లింక్ కెనాల్ పేరుతో జీవో 98ని ప్రకటించి 162 .50 కోట్ల నిధుల విడుదల చేయడం గార్ల రైతుల భూములను ఎడారులుగా మార్చే చర్యఅని దుయ్యబట్టారు. కెనాల్ నిర్మాణం చెబడితే గార్ల మండలం మరో బనకచర్ల అవుతుందని రైతులు అఖిల పక్షనాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమండల అఖిల పక్షంనాయకులు రైతులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కందునూరి శ్రీనివాసరావు, శీలంశెట్టి రమేష్ గిన్నారపు మురళి తారక రామారావు, జడ సత్యనారాయణ, జంపాల విశ్వ, సక్రు నాయక్, ఈశ్వరలింగం, కత్తి సత్యం షఫియోద్దీన్, రాధాకృష్ణ, జంపాల వెంకన్న, విమల్ కుమార్ జైన్ రాము, చంద్రశేఖర్, తదితరులు పాల్గోన్నారు.



## ఎర్రగండ్లపల్లిలోక్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: మర్రిగూడ మండలంలోని ఎర్రగండ్లపల్లి గ్రామంలో యువత చదువుతోపాటు క్రీడలపై దృష్టి పెట్టాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదివారం రోజున ఎర్రగండ్లపల్లి లో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంటు సర్పంచ్ సంతోష్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడు, మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ దండు జగదీశ్వర్, బచ్చు రామకృష్ణ ,వెంకటేష్ బి ఆర్ ఎస్. పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు క్రికెట్ టోర్నమెంటు ఆడే యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి పోరాడాలి



గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ నూతన సర్పంచులకు సన్మానంప్రజా గొంతుక న్యూస్, (జనవరి 18)సూర్యాపేట: గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి అన్నారు. జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో ఆదివారం గౌడ ఉద్యోగుల సంఘం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బెల్లంకొండ రామ్మూర్తి అధ్యక్షతన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన 39మంది గౌడ గ్రామ సర్పంచులను సన్మానించి మాట్లాడారు. పాలకులు బిసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ లు కల్పించాలని, మద్యం దుకాణాల్లో అన్నింటిని గౌడులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. గౌడుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కృషిచేసి మంచి గుర్తింపును తెచ్చుకోవాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కాంపాటి రాధాకృష్ణ, దేశ గాని పాపయ్య గౌడ్,అసోసియేట్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్ గౌడ్, కోశాధికారి గుణ గంటి వెంకటేశ్వర్లు, మెంచ్ కనకమల్లు గౌడ్,పులుసు సాయిబాబా గౌడ్,అల్లాడి సత్యనారాయణ గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్, తుమ్మల శ్రీనివాస్ గౌడ్, మొక్క.రమేష్ గౌడ్, లింగాల రవి, సురభి శ్రీధర్, తండ అంజయ్య గౌడ్, జలగం పురుషోత్తం గౌడ్, చౌగాని వెంకన్న గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయిబాబా గౌడ్, సుధగాని నాగేశ్వరావు గౌడ్, పులుసు వెంకటయ్య గౌడ్,రేసు శ్రీనివాస్ గౌడ్ కక్కిరేణి నాగయ్య గౌడ్, శనగాని వెంకన్న, గౌడ్ గుణగంటి వెంకన్న,గౌడ్,బెల్లంకొండ శ్యామ్ గౌడ్, చీకూరి అనిల్ గౌడ్ మహిళా నాయకురాలు రాంబాయి, ,అల్లాడి పద్మావతి,తండ పద్మ, దంతూరి అంజలి, భూపతి స్వరూప, కవిత, హేమలత,గౌడ జర్నలిస్ట్ లు గునగంటి సురేష్ గౌడ్,రాగిరి మల్లేష్ గౌడ్, ఉయ్యాల నర్సయ్య గౌడ్,తండు వెంకటేష్ గౌడ్,దోసపాటి అజయ్ గౌడ్,గుడిపూడి రామకృష్ణ గౌడ్,కాటం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ చేతుల మీదుగా

### రాంపూర్ గ్రామ సర్పంచ్ కి ఘన సన్మానం



ప్రజా గొంతుక చేర్యాల: మండలంలోని రాంపూర్ గ్రామ నూతన సర్పంచ్ గా గెలుపొందిన చెట్టే కొమురయ్య కు ఆదివారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య శాలువాతో సన్మానించి మోమెంటో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కురుమ సామాజిక వర్గం నుండి ఇప్పుడిప్పుడే ప్రజా ప్రతినిధులుగా ఎదుగుతున్నారు. వారిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది కాబట్టి ఈరోజు ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రానున్న రోజుల్లో కూడా కురుమ సామాజిక వర్గం నుండి అనేకమంది ముందుకు వచ్చి ప్రజాప్రతినిధులుగా రాణించాలని,కురుమ సామాజిక వర్గంలో వ్యక్తులు ఇతరులపై కాకుండా వారి సొంత కష్టాన్ని నమ్ముకుని జీవిస్తుంటారు. అలాంటి వ్యక్తులు రాజకీయాలలోకి వస్తే ప్రజలకు మరింత అభివృద్ధి ఫలాలు అందుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెట్టే కొమురయ్య మాట్లాడుతూ ఇంత పెద్ద కార్యక్రమంలో సన్మానించడం అదృష్టంగా భావిస్తూ నన్ను గెలిపించిన రాంపూర్ గ్రామ ప్రజలకు శక్తి వంచన లేకుండా పనిచేస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.




## విజయవంతంగా ముగిసిన సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్ ) సంక్రాంతి సందర్భంగా చౌటుప్పల్ మండలం కోయలగూడెంలో కొయ్యలగూడెం చాంపియన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ శని, ఆదివారాలలో ప్రారంభమైంది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పి.ఎస్. రాయల్స్ టీం మరియు సాయిరాం బోర్‌వెల్స్ టీం మధ్య ఉత్కంఠభరితమైన పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌లో పి.ఎస్.రాయల్స్ టీం విజయం సాధించి మొదటి బహుమతి అందుకోగా,సాయిరాం బోర్‌వెల్స్ టీం ద్వితీయ బహుమతి పొందింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోయలగూడెం గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్, ఉపసర్పంచ్ జెల్ల పవన్ కుమార్ హాజరయ్యారు. అలాగే గ్రామ వార్డు సభ్యులు పిల్లలమర్రి సుజాత వెంకన్న,కొయ్యడ గౌతమి సురేష్ గౌడ్, పిప్పె సంజీవ, ఏలే వరలక్ష్మి సత్యనారాయణ,రచ్చ ఉపేందర్, మాదూరి నాగభూషణ్, ఎర్రగుంట మంగమ్మ నరసింహ,వనం శ్రీలత సురేందర్,గడ్డం అశోక్ తదితరులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులను గ్రామస్తులు అభినందించారు.

## అచ్చంపేటలో సనాతన ధర్మ పరిరక్షణ అలయన్స్ కమిటీ డివిజన్ స్థాయికమిటీఏర్పాటు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :- సనాతన ధర్మ పరిరక్షణ అలయన్స్ కమిటీ ఆధ్వర్యంలో అచ్చంపేట డివిజన్ కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు, ప్రముఖ యోగా గురువు బీరెల్లి చంద్రారెడ్డి గురూజీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర దేవాలయం నుంచి వందలాది మంది హిందూ భక్తులు శోభయాత్ర నిర్వహించారు. కాషాయ జెండాలు పట్టుకొని భక్తి గీతాలు ఆలపిస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా అంబగుడికి చేరుకున్నారు. అనంతరం శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయంలో కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీశైలం యోగానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ రుద్రస్వామి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు.నూతన కమిటీలో అధ్యక్షుడిగా మండికారి బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా జయమ్మ, కోశాధికారిగా కొండకింది రాజేందర్ రెడ్డిని నియమించారు. ఉపాధ్యక్షులుగా డోకూరు వెంకట్ రెడ్డి, జటప్రోలు కవిత, జి. విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు గౌడ్, శివ చారి, అడపాల రమాదేవి, మాలతి, హరీష్‌లను ఎంపిక చేశారు.కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఏ స్వరూప, ఏ. రమాదేవి, నల్లపు శ్రీనివాసులు, రంగినేని రవీందర్, లావణ్య, డోకూరు కవిత, డా. లక్ష్మణ్, కొంగర కొండలు స్వామిలను నియమించారు. జాయింట్ సెక్రటరీలుగా నవీందర్, పుట్ట వేణుగోపాల్, సువర్ణ, తేజస్విని, పసునూరి మహేశ్వరి, నిరంజన్, ఎస్. అశోక్ రెడ్డి, సుంకరి లింగంలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా స్వామీజీలు మాట్లాడుతూ, సనాతన ధర్మ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోజురోజుకూ ఆలయాలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ధర్మరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన మండికారి బాలాజీ మాట్లాడుతూ, ఎక్కడైనా హిందూ ధర్మానికి విఘాతం కలిగించే చర్యలు జరిగితే సహించబోమని స్పష్టం చేశారు. సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.

## తిర్లాపురం గ్రామంలో రెండు రోజుల పాటు ఘనంగా బ్యాడ్మింటన్‌పోటీలు



గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 18 గార్ల మండలంలో తిర్లాపురగ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలు అత్యంత ఉత్సాహంగా, విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా స్పెషల్ నోడల్ అధికారి డా. రాజ్‌కుమార్ జాదవ్,మర్రిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రామ్‌సింగ్, ఉపసర్పంచ్ బానోత్ జిల్లీ శంకర్, ఒకటో వార్డు సభ్యులు మాళోత్ లాల్ సింగ్ చిన్నహాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డా. రాజ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ యువత మత్తు పానీయాలు, డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, క్రీడల ద్వారానే ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమని సూచించారు.సర్పంచ్ భూక్య రామ్‌సింగ్ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి గ్రంథాలయం, వ్యాయామశాల (జిమ్) అవసరమని,తన పదవీకాలంలో వీటిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఉపసర్పంచ్ బానోత్ జిల్లీ శంకర్ మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీలు మానసిక ఒత్తిడిని తగ్గించి శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు.వార్డు సభ్యులు మాళోత్ లాల్ సింగ్ (చిన్న) మాట్లాడుతూ గ్రామంలో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామ ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు. బహుమతుల దాతలుగా డబుల్స్ మాళోత్ లాల్ సింగ్ చంద్యా సింగిల్స్ -- డా. బానోత్ మంగీలాల్ ఇచ్చారు.సింగిల్స్ విజేతలు మాళోత్ రాజ్‌కుమార్, రాంకుమార్,భూక్య పవన్ రాకేష్,డబుల్స్ విజేతలు:మాళోత్ రాంకుమార్



## తప్పిపోయిన యువకుడుఆత్మహత్య

జగిత్యాల జిల్లా జనవరి 18 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం నేరెళ్ల గ్రామానికి చెందిన మంద శంకరమ్మ మరియు మంద సత్తన్న లకు ముగ్గురు సంతానం ఒక కూతురు ఇద్దరు కొడుకులు. వారి చిన్న కొడుకు మంద నరేష్ (35) అను అతడు నేరెళ్లలో వేరుగా తన కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. తేదీ 10.01 2026 రోజున మధ్యాహ్నం అందాజ 12 గంటలకు తన భార్యతో కిరాణా షాపుకు వెళ్తున్నాను అని చెప్పి ఇంటి నుండి వెళ్ళినాడు. అలా వెళ్ళిన తను ఇంటికి రాలేదు. వారి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచూకీ కనబడలేదు. తేదీ 11.01.2026 రోజున యువకుడి తల్లి అయిన మంద శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ధర్మపురి పోలీసులు విచారణ చేసే క్రమంలో ఈరోజు 18.01.2026 సారంగాపూర్ మండలం బట్టపల్లి గ్రామ శివారు ప్రాంతంలో చెలిమెల లొద్దిగుట్ట వద్ద ఉరి వేసుకున్న ఒక మృతదేహం ఉంది అన్న సమాచార మేరకు వెళ్లి చూడగా అట్టి మృతుడు తప్పిపోయిన మంద నరేష్ గా గుర్తించబడినాడు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జగిత్యాల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి మహేష్ తెలిపారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నామస్మరణ

జగిత్యాల జిల్లా జనవరి 18 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి శ్రీమతి పల్లె లక్ష్మి రవి, సర్పంచ్, వెల్దుర్తి గ్రామం, జగిత్యాల రూరల్ మండలం పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్స్, పరిపాలనలో భాగస్వామ్యం కోసం మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ ద్వారా బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు అవకాశాలు దక్కుతున్నాయని అన్నారు.అంబేద్కర్ గురించి విస్తృతంగా తెలుసుకొనుటకు స్వచ్ఛందంగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమం అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ..భారత రాజ్యాంగం రచనలో తనదైన ముద్ర వేసి సబ్బండా వర్గాల సమస్యలు, అభివృద్ధికి, సంక్షేమం కోసం సమగ్రంగా హక్కులు, అవకాశాలు కల్పించి ప్రపంచానికి ఉత్తమ రాజ్యాంగంగా పరిచయం చేసారని కొనియాడారు. వారు అతి సామాన్య కుటుంబంలో జన్మించి అనేక వివక్షలను ఎదుర్కొని చదువుకున్నారు. విజ్ఞానం అనే ఆయుధం ద్వారా తన కుటుంబం, ఊరు, ప్రాంతం కోసమే కాకుండా దేశ ప్రజలకు ముఖ్యంగా పంచాములకు గౌరప్రదమైన జీవనం కల్పించారని అన్నారు. ఈరోజు అనుభవిస్తున్న రాజ్య పదవులు ఆనాటి కాలంలో కేవలం కొన్ని వర్గాలకే పరిమితం అయినవి. అలాంటిది నేడు అందరూ అనుభవించడం అంబేద్కర్ బిక్షే అని స్పష్టం చేశారు. కార్యక్రమం నిర్వాహకుడు నల్ల శ్యామ్ నీ అభినశీదించారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య మట్టిపూలు పత్రిక సంపాదకులు, ఆనంతుల కాంతారావు తెలంగాణ శక్తి ఎడిటర్, కాయితి శ్రీనివాస్ అధ్యక్షులు జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, కంటె అంజయ్య ప్రధాన కార్యదర్శి పట్టణ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం,మద్రిపల్లి శ్రీనివాస్ విజన్ ఆంధ్ర జిల్లా స్థాపర్, నల్ల సురేష్,పల్లె రవి, బొల్లం ప్రభాకర్, బొట్ల విజయ్ రతన్, సుంకరిపెల్లి అశోక్, బొంకంటి రవి, దాసరి లచ్చయ్య మాజీ సర్పంచ్, దాసండ్ల కమలాకర్, కోడిపెల్లి స్వప్న, కూసరి మహేష్, రాగి నరేష్, దమ్మ నారాయణ, పల్లె జలందర్, మేకల పరమేష్, దమ్మ లక్ష్మీరాజం,బుర్ర సాయి, డిజె లక్ష్మీనారాయణ, ముద్దమల్ల గంగాధర్, బిరుదుల నర్సయ్య, దుమాల గంగాధర్ జిల్లా దళిత సంఘాల సీనియర్ నాయకులు,కారంగుల అభిషేక్, తదితర అంబేద్కర్ వాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.







## ఆలయ వార్షికోత్సవానికి ఆహ్వానం

కుత్బుల్లాపూర్ జనవరి 18 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సూరారం డివిజన్ పరిధిలోని శివాలయ నగర్ శ్రీశ్రీశ్రీ జగదంబ దుర్గాదేవి ఆలయ 19వ వార్షికోత్సవ సందర్భంగా జనవరి 30, 31వ తేదీన జరగబోయే జాతరకు ముఖ్యఅతిథిగా పాల్గొనాలని డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ను కమిటీ సభ్యులు ఆహ్వానించారు.అధ్యక్షులు గోపాల్ నాయక్, ట్రెజరర్ ప్రసాద్ నాయక్, కమిటీ సభ్యులు ఆహ్వాణించిన.వారిలో ఉన్నారు.

## దమ్మన్నపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..





జగిత్యాల జిల్లా జనవరి 18 ప్రజా గొంతుక న్యూస్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) - జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో..గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రముఖ వైద్యులు, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి, డా. ఇనుగుర్తి రాజశేఖర్, డా. ఆగంతం నరేష్, డా. రేగుంట ప్రశాంత్ రోగులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేశారు. మొత్తం 355 మంది పాల్గొని బీపీ, షుగర్, ఈసీజీ, దంత పరీక్షలను చేయించుకున్నారు.

కార్యక్రమంలో సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీమతి - రమేష్, వార్డు సభ్యులు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి, బీ ఆర్ ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





## స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన నవీన్ నికోలస్ .

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మద్రిగూడ): మద్రిగూడ పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందిస్తున్న రాష్ట్ర విజన్ బుక్ హైదరాబాద్ లో స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పి ఆర్ ఆర్ ఫౌండేషన్ వారు విద్యార్థుల అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి విద్యార్థుల మంచి ఫలితాలకై ఈ మెటీరియల్ ఉపయోగపడుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రాక్టీస్ చేయాలని దీంతో పాటు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరే విధంగా ప్రభుత్వంతో పాటు పి ఆర్ ఆర్ లాంటి ఫౌండేషన్ వారు విద్యార్థుల చేయూత కోసం భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో రూపొందించాలని వాటికోసం మా వంతు ప్రోత్సాహం ఉంటుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.



## పైప్ లైన్ తీసి త్రాగు నీరు అందించిన ఆకునూరు పాలకవర్గం.

ప్రజా గొంతుక చేర్యాల : మండలంలోని ఆకునూరు గ్రామంలో గ్రామ పంచాయతీ పరిధిలోని 5,6,8వ వార్డుల్లో ప్రజలకు త్రాగు నీటి ఎద్దడి ఉండడంతో సర్పంచ్ కొమ్ము రవి, పాలక వర్గం గుర్తించి 5వార్డు సభ్యులు జూపల్లి కార్తిక్ రెడ్డి, 7వ వార్డు సభ్యులు ఎండి. హైమద్ లకు బాధ్యత అప్పగించడంతో తక్షణమే బాధ్యత తీసుకొని పైపు లైన్ తీసి మరమ్మతులు చేపట్టి వాగు నీటి స్వచ్ఛమైన నీరును అందించడమే లక్ష్యంగా పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి వార్డుల్లో నీటి నల్లాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొయ్యడ సందీప్, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు తాటికొండ శేఖర్ యాదవ్, భూమని భాస్కర్, నూనె శేఖర్, అందె లక్ష్మీ,సూర అనిత సంపత్, సుంచు హేమ, ఘనపురం బాలనర్సమ్మ అంజయ్య,స్వర్గం రాజేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ నర్సింగ రావు, గ్రామస్తులు అందె అశోక్, వడ్డే జనార్ధన్,కన్నెమైన శ్రీనివాస్, మడిమడకల లక్ష్మరెడ్డి, సత్తయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రుద్ర సంపుటిత గణపతి పాశుపతం అభిషేకం

కుత్బుల్లాపూర్ జనవరి 18 ( ప్రజా గొంతుక )శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మౌని / ఛోళ్ళంగి అమావాస్య పురస్కరించుకొని “రుద్ర సంపుటిత సర్వ దోష, సర్వరోగ నివారణ గణపతి పాశుపతం అభిషేకం” కార్యక్రమం ఆదివారం సూరారం కాలనీలోని వాసవి ఆర్యవైశ్య సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు.సంఘం ప్రధాన కార్యదర్శి నిట్టల సుబ్రహ్మణ్య స్వామి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచామృతాలు, దూర్వాజలంతో గణపతికి అభిషేకం నిర్వహించి, వేద పండితుల నమక చమక సహిత పాశు పత మంత్రోచ్చారణల మధ్య గణపతి పాశుపతం పూజలను శాస్త్రోక్తంగా అభిషేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా సంఘం అద్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సర్వ దోష, సర్వరోగ నివారణతో పాటు సమాజ శ్రేయస్సు కోసం లోకా సమస్తా సుఖినోభవంతు అనే భావంతో వేద విద్యార్థులు గణేశ్, విశ్వశ్రీ నాగేంద్ర, సమిఖ్, వేదాంత్ లు రుద్రం, వేదపఠనం చేయగా ఈ పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం వితరణ చేయగా, భక్తులు భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. అనంతరం స్వయం ఉపాధికోసం ఒక మహిళకు పొయ్యి, పెనంను సంఘం తరపున విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహా దారులు సర్వేపల్లి రమేష్ కమార్, హనుమంతరాయ శర్మ,ఉపాధ్యక్షులు చక్రధారి శ్రీరామశర్మ, గడ్డం రాంబాబు సంయుక్త కార్యదర్శులు హరి రాఘవేంద్ర, సింహచలం శ్రీధరచార్యులు, ప్రచార కార్యదర్శులు జగదీష్, శివభాస్కర్, కార్యవర్గ సభ్యులు దుర్గా నాగమోహన్, కనుపర్తి సాయిరాం, రమేష్ కులకర్ణి, చింతపట్ల వెంకటరమణాచార్యులు, మహిళా కార్యవర్గం సభ్యులు హైమ, జ్యోతి, లక్ష్మీ కుమారి, బండి సాయి సుందరి, సునీత, సభ్యులు పృత్యుంజయ శర్మ, గడ్డం గోవర్ధన్, ఉమాకాంత్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న కోనేరును మరిచారా! కావాలనే వదిలేశారా!



ప్రజా గొంతుక కొమురవెల్లి : తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ ఆలయాలలో పేరున్న కొమురవెల్లి మల్లికార్జున స్వామి జాతర ఆదివారం ఘనంగా ప్రారంభించారు. భక్తుల సౌకర్యం కోసం ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం తగినంత బడ్జెట్ కేటాయిస్తుంది. కొమురవెల్లికి భక్తుల తాకిడి రోజురోజుకు ఎక్కువ అవుతూ మల్లన్న ఆదాయం కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తున్న ఆలయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.అందులో ముఖ్యంగా భక్తులు స్నానాలు చేసే కోనేరును శుభ్రపరచకుండా వదిలేయడంతో నాచు,కవర్లు పేరుకపోయి భక్తులకు స్నానాలు చేసేందుకు వీలు లేకుండా చేశారు. కొందరు భక్తులు బయట స్నానాలు చేస్తే కొందరు తప్పని పరిస్థితుల్లో కొనేరులోనే స్నానాలు చేశారు. మొదటి ఆదివారం రోజు దాదాపు 50వేల మంది భక్తులు వచ్చారని అంచనా.ఇలాంటి పరిస్థితులు భక్తులు ఎక్కడ స్నానాలు చేస్తారనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఇప్పటికైనా ఆలయ అధికారులు, ఆలయ పాలకమండలి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడవలసిన అవసరం ఉందని భక్తులు కోరుకుంటున్నారు.

## స్వర్గీయ మైసీగారి కిష్టయ్య విగ్రహం ఆవిష్కరించిన కోలన్




కుత్బుల్లాపూర్ జనవరి 18 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ తండ్రి స్వర్గీయ మైసీగారి కిష్టయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి లు పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించి ఘననివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.... కీ.శే.మైసీగారి కిష్టయ్య సాదాసీదా జీవితం గడుపుతూ సమాజంలో మంచి గుర్తింపు పొందిన వ్యక్తి అని అన్నారు. వారి విలువలు, సంస్కారం వారి కుమారుడు మైసిగారి శ్రీనివాస్ ప్రజాసేవలో స్పష్టంగా కనిపిస్తాయని తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం వారి కుటుంబం చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం19 జనవరి 2026

# మధుసూదన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నామస్మరణ





జగిత్యాల జిల్లా జనవరి 18 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్,ఆధ్వర్యంలో గౌరవ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామ స్మరణ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నారు ముఖ్య అతిధిగా రజక సంఘంఅధ్యక్షులు కలకోట సత్యం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కలకోట సత్యం మాట్లాడుతూ అంబేద్కర్ మహాజ్ఞాన సంపన్నుడు బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని,రాజ్యాంగ నిర్మాతగా ప్రజాభిమా నాన్ని చూరగొప్ప మహానీయుడు అంబేద్కర్ ఆయన రాసిన రాజ్యాంగం ప్రపంచానికి శ్రీరామరక్ష సమాజ మార్పు,దీనజనోద్ధారణకు పూనుకున్న అకుంఠిత దీక్షపరుడు అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి ఎనగందుల రమేష్, రజక సంఘ సభ్యులు ఉపాధ్యక్షులు సాతల తిరుపతి,సాతల్లో భూమయ్య,సాతల లక్ష్మణ్, ఒడ్నాల లక్ష్మణ్, నేరెళ్ల చంద్రయ్య, శాతల్ల మహేష్,గ్రామస్తులు బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు జేరిపోతుల కొమరయ్య,తడగొండ విజయ్,వేల్పుల రాజేష్,దావుల రాకేష్,సామజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్,జెరిపోతుల అంజయ్య,అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ ఎ బి ఎన్ రాధాకృష్ణ



మేకల రమేష్.....ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెం : దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకులు పై నిరంతరం , అక్కసు వెళ్ళ, పోస్తున్న,ఖఎఅ రాధాకృష్ణ మచ్చలేని రాజకీయ నాయకుడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దళిత సామాజిక వర్గానికి చెందిన భట్టి పై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు ఎబిఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ తొలి పలుకులతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కపై మీకున్న అక్కసుతో లేనిపోని కథనాలు వండివడ్చారు ప్రజాపాలన తో రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి తో కలిసి ప్రజలకు సుపరిపాలన అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న నాయకులు భట్టి విక్రమార్క దళిత సామాజిక వర్గానికి చెందిన భట్టి ఉన్నతమైన పదవిలో ఉండటం ఇష్టం లేకే మీ దొర అహంకారంతో బడుగు బలహీన వర్గాల నాయకుడు భట్టి పై కావాలని పని కట్టుకుని ఇష్టారాజ్యంగా నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలు ఊరుకోబోరని భేషరతుగా రాధాకృష్ణ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం..

# నందమూరి తారక రామారావు30 వర్ధంతి.



- తెలుగుదేశం పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి గంజిపేట రాములు.- స్థానిక జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నందుసమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్ళు అన్న గొప్ప మహనీయుడు ఎన్టీఆర్: గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి గంజిపేట రాములు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్.మా ట్లాడు తూ...ఎన్టీఆర్ అనేది ఒక చరిత్ర అని, తెలుగు ప్రజల ఆత్మ గౌరవని ప్రపంచానికి చాటి చెప్పిన మహా నాయకుడు ఎన్టీఆర్ గారు తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలలకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఒక చరిత్ర అని వారన్నారు. అని సంక్షేమ పథకాలకు అధ్యుడు ఎన్టీ రామారావుని ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో కాదు భారతదేశ మొత్తం ఆయన మొదలుపెట్టిన పథకాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని వారన్నారు, సాధారణమైన ప్రజల హృదయాలలో నిలిచిన ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు, ఎన్టీఆర్ గారు చూపించిన మార్గంలోనే ముందుకు నడుస్తామని రానున్న కాలంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఎదిగి ఈ రాష్ట్రంలో పసుపు జెండాలు ప్రతి పల్లెలో ప్రతి గుడిసెలో రెపరెపలాడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రవి యాదవ్, ఎం.డి ఇస్మాయిల్, నాగరాజు, గోపాల్, రవి శంకర్, బోయ ఆంజనేయులు, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెలఫోన్ అప్పగింత.




ప్రజా గొంతుక (జనవరి 18) కాల్వ శ్రీరాంపూర్: మండలంలోని ఉషన్న పల్లె గ్రామానికి చెందిన ఆకారపు ప్రతాపరెడ్డి ఫోన్ పోగొట్టుకోవడంతో, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్లో వివరాలను నమోదు చేసి, ఫోను గుర్తించి, ఆదివారం బాధితుని కి ఎస్సై వెంకటేష్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోన్ పోగొట్టుకున్న లేదా దొంగతనానికి గురైన, సీఈఐ ఆర్ పోర్టలో వివరాలు నమోదు చేసుకుంటే తిరిగి, పొందే అవకాశం ఉందని ఎస్ఐ తెలిపారు.

# బాల శివప్రసాద్ జర్నలిజం లో సేవలు మరువలేనివి. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి.



ప్రజా గొంతుక (జనవరి 18)కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్నపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బాల శివప్రసాద్ గారు ఈ రోజు తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందడం అత్యంత విషాదకరం. వారి నివాసానికి వెళ్లి పార్థివానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యులుదాసరిమనోహర్ రెడ్డి. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాల శివప్రసాద్ జర్నలిజం రంగంలో చేసిన సేవలు మరువలేనివి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ కఠిన సమయంలో దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాము. వారి వెంట మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీటీసీ సతీష్, దేవయ్య ,నవీన్ యాదవ్,అల్లం సదానందం,నాయకులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి .



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 18 జనవరి 2026. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం మన మేడి తిరుపతి గౌడ్ కి , గత 15 రోజుల క్రితం తల్లి మేడి సుగుణ గారు మరణించారు. తల్లి మరణ వార్త విని ఇంటికి వచ్చిన తమ్ముడు శ్రీధర్ యాక్సిడెంట్ అయ్యి చేతులు విరిగిపోయాయి . తన అనారోగ్య (క్యాన్సర్ బారిన పడి )రీత్యా బాగు లేనందున తిరుపతిగౌడ్ ఈరోజు తుది శ్వాసను విడిచారు,.తుడు తిరుపతికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు . ఈ నిరుపేద కుటుంబానికి దహన సంస్కారాలకు , దశదిన కార్యక్రమాలకు మనసున్న మహారాజులు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని కోరుకుంటున్నాము. వారి ఫోన్ పే నెం .మేడి తిరుపతిఫోన్ పే నెంబర్. 99086 38919దాతలు ఎవరైనా సరే , పైన తెలిపిన ఫోన్ నెంబర్ కు , ఫోన్ పే ద్వారా ఆర్థిక సహాయం అందించగలరని మనవి.

# యువత క్రీడారంగం పట్ల ఆసక్తి కనపరచాలి.





శివంపేట ప్రజా గొంతుక న్యూస్, జనవరి 18:మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొంతాన్‌పల్లి గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రామిరెడ్డి గఆధ్వర్యంలో గ్రామ యువకుల కోసం గ్రామ స్థాయి క్రికెట్ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతల వివరాలు: మొదటి విజేత. టోపీతో పాటు 5,000 నగదు బహుమతి. రెండవ విజేత. టోపీతో పాటు 3,000 నగదు బహుమతి మూడవ విజేత. ట్రోఫీతో పాటు 1,000 నగదు బహుమతినాలుగవ విజేత. ట్రోఫీతో పాటు 1,000 నగదు బహుమతి. ఐదవ విజేత. ట్రోఫీతో పాటు1,000 నగదు బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆకుల నవీన్,ఫ్యాక్స్ సీఈఓ గొల్ల మధుయాదవ్, కాలకంటి నాగరాజు,గొల్ల యాదగిరి,గుణాల రాములు గౌడ్,టేకులపల్లి రవీందర్ రెడ్డి,కుల్ల వెంకటేష్,గొల్ల రాజశేఖర్, బెస్త ప్రశాంత్,సంజీవరెడ్డి పాటు గ్రామ నాయకులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పాల్గొన్న యువకులు అన్నారు.



# కోరుట్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై ఆకస్మిక తనిఖీలు

జగిత్యాల జిల్లా జనవరి 18 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలో చికెన్ సెంటర్లు, కిరాణా దుకాణాలు, టిఫిన్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకుని రూ. 4,600/- జరిమానాలు విధించారు. అదే సమయంలో బట్ట సంచుల వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే ట్రేడ్ లైసెన్స్ రీన్యువల్ చేయని దుకాణదారులకు లైసెన్స్ రీన్యువల్ చేయించి రూ. 5,944/- ఫీజు వసూలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించాల్సిందేనని, నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధించడమే కాకుండా దుకాణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. వ్యాపార కార్యకలాపాల వల్ల ఉత్పత్తయ్యే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. లేకపోతే ఎస్. డబ్ల్యూ. ఎమ్--2019 చట్టం ప్రకారం జరిమానా విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, ఇన్‌చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి వర్ధంతి వేడుకలు నిర్వహించిన

## కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి కూకట్పల్లి తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామా రావు గారి 30 వ వర్ధంతి సందర్భంగా భరత్ నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీనివాస్, కృష్ణా రెడ్డి కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయంగా భావించి జీవించిన గొప్ప నటుడు, ప్రజానాయకుడు, విశ్వ విఖ్యాత నటసార్వభౌముడిగా కీర్తి గడించిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు తెలుగు ప్రజలు కృషి చేయాలని మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు నాడు కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు, ఆమె తనయుడు తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించిన తీరును తట్టుకోలేక తెలుగువారి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన "అన్న ఎన్టీఆరు కేవలం తొమ్మిది నెలల కాలంలోనే ఆంధ్రప్రదేశ్ లో అధికారాన్ని చేపట్టడమే కాకుండా ఐదేళ్ల కాలంలోనే దేశంలోనే ప్రతిపక్ష హోదా దక్కించుకుని కాంగ్రెస్ అధినాయకుల పొగరును అణిచివేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువాడి సత్తాను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసిన స్వర్గీయ ఎన్టీఆర్ గారికి నిజమైన అభిమానులు ఎన్నటికీ కాంగ్రెస్ పార్టీని ఆదరించబోరని ఎమ్మెల్యే తెలిపారు.. అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి నాటి నుంచి ఆయన పరమపదిచేవరకు అన్నతో పాటు ప్రజాసేవలో కొనసాగి నాటి తెలుగు దేశం పార్టీకి అండగా కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ అభిమానులేవరు కాంగ్రెసును ఆదరించబోరని, కాంగ్రెస్ పార్టీ అరాచకవిధానాలతో నాటి ముఖ్యమంత్రి అంజయ్య గారిని తీవ్రంగా కించపరచడంతోనే తెలుగు చిత్రసీమపై మహా నటుడిగా కొనసాగుతున్న ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో కాంగ్రెసు కు వ్యతిరేకంగా తెలుగుదేశాన్ని స్థాపించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు, వసంతనగర్ కాలనీ వాసులు,కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీవాసులు, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎన్టీఆర్ వైయస్సార్ స్ఫూర్తితో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు







సీఎం రేవంత్ రెడ్డి.....ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం :ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి మద్దులపల్లిలో ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ఎన్టీఆర్ వైయస్సార్ స్ఫూర్తితో పేదలకు సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులతో కలిసి పర్యటించి మద్దులపల్లిలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలు తనకు ఎల్లప్పుడూ అండగా ఉన్నారని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎన్టీఆర్ వైఎస్సార్ పేర్లు శాశ్వతంగా నిలిచి పోతాయని తెలిపారు. లిగతంలో తెలుగు వారు అంటే మద్రాసీలు అనే పేరు ఉండేదని, తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకులు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈ వేదిక నుంచి వారికి నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. పేదలు కడుపు నిండా అన్నం తినాలని ఉద్దేశ్యంతో ఆ రోజులలో రెండు రూపాయ లకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారని, మన రాష్ట్ర ప్రభుత్వం నేడు మూడు కోట్ల 17 లక్షల మంది లబ్ధిదారులకు నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తూ పేదల ఆకలి తీరుస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరు పేదలందరికీ నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, ఇంకా ఎవరైనా రేషన్ కార్డు లేని అర్హులు ఉంటే వెంటనే మంజూరు చేస్తామని అన్నారు.ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతులకు ఉచిత కరెంటుపై మొదటి సంతకం చేయడమే కాకుండా 1300 కోట్ల విద్యుత్ బకాయిలు రద్దుచేసి, వేలాది మంది రైతులపై ఉన్న కేసులను తొలగించిన మహానుభావుడు వైఎస్ఆర్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితో నేడు 24 గంటల పాటు రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు పేదలకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ 52 లక్షల పేదల కుటుంబాలకు, 30 లక్షల పంపు సెట్ లకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఉండాలని గతంలో వైయస్సార్ 25 లక్షల ఇండ్లు నిర్మిస్తే, గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేశారని సీఎం విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి భద్రాచలంలో శ్రీరామ చంద్రమూర్తి సాక్షిగా ప్రవేశ పెట్టామని అన్నారు. ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కూడా ఖమ్మం జిల్లాలో ప్రారంభించామని అన్నారు. ఏప్రిల్ నెల తర్వాత పట్టణ ప్రాంతాలలో ఉన్న పేదలకు రెండవ విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటామని అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇరిగేషన్, ఎడ్యుకేషన్, హెల్త్ రంగాలకు సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అవసరమైన అన్ని పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చేపట్టామని అన్నారు. ఇరిగేషన్ కు సంబంధించిన మున్నేరు పాలేరు లింకు, ఎడ్యుకేషన్ సంబంధించి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల శంకుస్థాపన, నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం, హెల్త్ కు సంబంధించి కూసుమంచిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లభించే విధంగా అవసరమైన పరిశ్రమలను కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీసుకొని రావలసిన అవసరం ఉందని అన్నారు. జిల్లాకు పరిశ్రమల పార్కు ప్రత్యేకంగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని డిప్యూటీ సీఎం కోరారు.నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 50 నుంచి 60 టీఎంసీల మున్నేరు నది జలాలు వృధాగా బంగాళాఖాతంలో కలుస్తున్నాయని, ముల్కనూర్ గ్రామం వద్ద చెక్ డ్యాం నుంచి 9.6 కిలో మీటర్ల గ్రావీటి కాల్వ ద్వారా మున్నేరు పాలేరు లింక్ కేనాల్ పనులకు ప్రభుత్వం 162 కోట్లతో చేపట్టామని, ఈ ప్రాజెక్టు ద్వారా 2 మెగా వాట్ల హైడల్ విద్యుత్ ఉత్పత్తి, లక్షా 50 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. గత పాలకుల పాలనలో సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి ఒక ఎకరం కూడా భూ సేకరణ చేయలేదని విమర్శించారు. గోదావరి నది జలాల ద్వారా ఖమ్మం జిల్లాలో ఆరు లక్షల 80 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులు వేగవంతం చేశామని అన్నారు. 4వ పంప్ హౌస్ పనులు వేగవంతం అవుతున్నాయని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సీతారామ ఎత్తిపోతల పథకానికి 67 టిఎంసిల నీటి కేటాయింపు చేయడం జరిగిందని అన్నారు. మున్నేరు పాలేరు నది లింక్ కేనాల్ ద్వారా ప్రతి సంవత్సరం దాదాపు 120 కోట్ల విద్యుత్ ఆదా అవుతుందని అన్నారు. మున్నేరు పాలేరు లింక్ కాల్వ పనులు సంవత్సరంలోగా పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ అతి తక్కువఖర్చుతో లక్ష యాభై వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం మున్నేరు పాలేరు లింకు పనులను ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. పేద ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు పంచాయతీ ఎన్నికలలో ఆమోదం తెలిపిన విధంగానే రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కూడా ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలించాలనేదే తన లక్ష్యమని చెప్పారు. సీతారామ ఎత్తిపోత్తల పథకం సవరించిన అంచనాలకు ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపిందని, కాల్వల నిర్మాణానికి భూ సేకరణ చేస్తున్నామని, భవిష్యత్తులో కృష్ణ జలాలు ఇబ్బందులు ఉన్నప్పటికీ నాగార్జున సాగర్ 3 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం గోదావరి జలాలను వినియోగిస్తామని అన్నారు. మంచినీటికి, సాగునీటికి ఇబ్బందులు పడుతూ కరువుతో తల్లాడిన పాలేరు నియోజకవర్గంలో భక్త రామదాసు ప్రాజెక్టు పూర్తి చేసి పసిడి పంటలు, పామాయిల్ హబ్ గా తీర్చిదిద్దామని అన్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రైతులు వాణిజ్య పంటలు పండించి ఆర్థికంగా బలోపేతం అయ్యే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. అన్ని గిరిజన తండాలకు రహదారులు వేసే అవకాశం, నాలుగు మండలాలకు జాతీయ రహదారులు తీసుకొచ్చే అవకాశం తనకు కలిగిందని తెలిపారు.రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బంగాళాఖాతంలో వృథాగా కలిసే మున్నేరు నది జలాలను 9.6 కిలో మీటర్ల మేర త్రవ్వి గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ లో కలిపేందుకు 162 కోట్లతో చేపట్టిన మున్నేరు పాలేరు లింక్ కెనాల్ పనులకు నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, దీని ద్వారా నాగార్జున సాగర్ క్రింద ఉన్న లక్షా 50 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ ఫలితాలు అద్భుతంగా వచ్చాయని, అదే విధంగా ఖమ్మం జిల్లాలోని మున్సిపాలిటీలు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు జరగబోయే ఎన్నికలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీ లు రామసహాయం రఘురాం రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్ మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు మువ్వా విజయ్ బాబు నాయుడు సత్యనారాయణ ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన దూడల బిక్షం

ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మార్గం పూజ శివకృష్ణ యాదవ్, బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. తదనంతరం దూడల బిక్షం మాట్లాడుతూ పూజ శివకృష్ణ యాదవ్ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం సేవలందించే వ్యక్తి అని మరియు 14 వ వార్డు అభివృద్ధిలో తను ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పంతంగి మాజీ సర్పంచ్ బాతురాజు సత్యం,కట్ట కృష్ణ,పంతంగి ఉపసర్పంచ్ బోయ సదానందం,దిండు భాస్కర్,అల్మాస్పేట గౌతమ్,పోరగంటి భాను,పబ్బు వంశీ,పల్చం కిషోర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న ఛలో ఇందిరా పార్క్ - పోరు దీక్ష ను విజయ వంతం చేద్దాం



తెలంగాణ ఉద్యమ కళాకా రులను ప్రభుత్వం - గుర్తించి ఉద్యోగ అవకాశం కల్పించాలి.నీలహల్లి చరణ్ మాదిగతెలంగాణ ఉద్యమ సీనియర్ కళాకారుడు జోగులాంబ గద్వాల జిల్లా ఈనెల 20వ తేదీన హైదరాబా ద్ నగరంలోని ఇంది రాపార్క్ దగ్గర తెలంగాణ ఉద్యమ కళాకా రుల ఆధ్వర్యంలో నిర్వహిం చబో యే పోరుదీక్ష సభకు సంబంధించిన గోడపత్రిక లను జిల్లా కళాకారులు కలిసి ఆదివారం గద్వాల పట్టణం లోని ఆలూ రు ప్రకాష్ గౌడ్ కార్యాల యంలో ఆయన చేతుల మీదుగా జిల్లా కళాకారులు పోరు దీక్ష గోడ పత్రికలను విడుదల చేయించా రు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్య మపోరు సీనియర్ కళాకారుడు నీలహల్లి చరణ్మా ట్లాడుతూ...నాటి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం లో తెలంగాణ కు జరుగుతున్న మోసా లను, అన్యాయాలను ఎప్పటికె ప్పుడు ఎండగడుతూ తెలంగాణ రాష్ట్రం సాధిం చుటకై గ్రామ గ్రామాన గొంగడి భుజాన వేసుకొని చంకన డప్పును ధరిం చి తెలంగాణ రాష్ట్రంకు జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను పాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచిన కళాకారులకు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన కానీ తెలంగాణ ఉద్యమ కళాకారులకు ప్రభుత్వ సాంస్కృతిక సారథి లో ఉద్యోగాలు రాకపోవడం బాధాకరమని అన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంకై పోరాడిన కళాకా రులను గుర్తించి ప్రభుత్వ సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలనే డిమాండ్ తో ఈనెల 20న హైదరాబాద్ నగరంలోని ఇందిరాపార్క్ దగ్గర తెలంగా ణ ఉద్యమ కళాకారుల సారథ్యంలో పో రు దీక్షను చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని కళాకారులందరూ కూడా తరలిరావాలని,పోరు దీక్షను విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో తెలంగాణ ఉద్యమ జిల్లా సీనియర్ కళాకారులు డ్యాం వెంకటన్న,వాల్మీకి,చింతరేవుల ఆంజనేయులు,డప్పు రంగస్వా మి,చిన్నపాడు నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో వాసవి క్లబ్ లు



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 104 ఎ గవర్నర్ వీరెల్లి సతీష్ ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 18)సూర్యాపేట:వాసవి క్లబ్ లు సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు వరసలో వుంటాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 104 ఎ గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్ అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104 ఎ రీజియన్ 6 లో వాసవి కపుల్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో శివసాయి మార్కెటింగ్ సోలార్ ఎనర్జీ వారి సహకారంతో ఆర్ ఇసి బుద్ధ శ్రీనివాస్ గుప్తా కుమారుడు బుద్ధ మహాదేవ గుప్తా పుట్టినరోజు మరియు మౌని అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆదివారం నాడు సూర్యాపేట కొత్త బస్టాండ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిస్ట్రిక్ట్ వి 104ఎ గవర్నర్ వీరేల్లి సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో వాసవి క్లబ్ ల ద్వారా మహిళకు కుట్టు మిషన్ ల పంపిణీ, స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్యాబినెట్ సెక్రటరీ నూనె కిషోర్ కుమార్ , క్యాబినెట్ ట్రెజరర్ ఉప్పల వెంకటరమణ, ఐఇ సి ఆఫీసర్లు సింగరికొండ రవీందర్ గుండా శ్రీదేవి, ఐపసిలు డిస్టిక్ ఇన్చార్జి (గో సేవ) కలకోట లక్ష్మయ్య , రీజన్ ఆర్ సి జూలకంటి నాగరాజు, రీజియన్ సెక్రెటరీ కలకోట అనిత, వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ బుద్ద శ్రవణ్ కుమార్ గుప్త, సెక్రటరీ చల్లా నాగరాజు మరియు వాసవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 18)సూర్యాపేట: దళిత కుటుంబానికి చెందిన కర్ల రాజేష్ మృతిపై సిబిఐ లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి మృతికి కారకులైన పోలీసు అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని జే ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కర్ల రాజేష్ అక్రమ నిర్బంధం చిత్రహింసల ద్వారానే మృతి చెందాడని పేదలని హింసించే విధంగా పోలీస్ అధికారులు వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని ఈ కేసు విషయంలో డిఎస్పీ,ఎస్పీలు నిందితులు కాదని నిరూపించడానికి బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎస్పీ, డిఎస్పీ ఆదేశాల మేరకు ఈ కేసు కు సంబంధించి రిపోర్టును తప్పుదోవ పట్టించేలా ప్రణాళిక బద్ధంగా రూపొందించారని విమర్శించారు. చట్టం నుంచి తప్పించుకోకుండా నేరం చేసిన వారికి చట్టపరమైన చర్యలు ఉండేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అణగారిని వర్గాల వారికి పోలీస్ స్టేషన్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆక్షేపించారు.డి ఎస్ ఆర్ ప్రకారం కేసును నిర్వీర్యం చేసేలా సాక్ష్యాలు లేకుండా పోస్టుమార్టం నివేదికన తమకు అనుకూలంగా తెప్పించుకున్నారని పేర్కొన్నారు. ఈ కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ, సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ, బొజ్జ సైదులు మాదిగ, బోడ సునీల్ మాదిగ, కనుకుంట్ల వెంకన్న మాదిగ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లపట్ల కృష్ణ మాదిగ, ఎంఇఎఫ్ నాయకులు దున్న శ్యామ్ బట్టు గోపి మాదిగ, ములకలపల్లి మల్లేష్ మాదిగ, గ్యార కనకయ్య మాదిగ, చింత సతీష్ మాదిగ, నాయకులు మేడి కృష్ణ మాదిగ, సిరిపంగి లింగస్వామి మాదిగ ములుగురి రాజు మాదిగ, కొండేటి గోపి మాదిగ గుగ్గిళ్ళ సామ్సన్ మాదిగ, మోహన్ మాదిగ, గంట భిక్షపతి, మిరియాల చిన్ని మాదిగ, మొండికత్తి గోపీచంద్, గట్టు గోపి మాదిగ, విద్యాసాగర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం19
జనవరి 2026




## మా షాపులో అన్ని దొరుకును

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ్ణంలో కీర్తి షాపింగ్ మాల్ ఎదురుగ మా కెనాన్ జిరాక్స్ బుక్సెంటర్ ఆన్లైన్ ఉన్నది. ఆన్లైన్ మరియు బుక్స్ జిరాక్స్ కావాలనుకున్న కస్టమర్లు మా షాప్ ని సంప్రదించగలరు అని షాప్ యజమాని ఒక ప్రకటనలో శ్రీకాంత్ తెలిపారు.

# జనగామలో బీసీ సర్పంచ్ లకు ఘన సన్మానం

-- బీసీల సభలో రాష్ట్ర ప్రభుత్వంపై తీన్మార్ మల్లన్న తీవ్ర విమర్శలు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ: జనగామ జిల్లా కేంద్రంలోని ఎన్ఎన్ఆర్ గార్డెన్స్ లో బీసీ జేఏసీ చైర్మన్ సేవెల్లి సంపత్ అధ్యక్షతన,జేఏసీ గౌరవ అధ్యక్షులు కల్నల్ మాచర్ల బిక్షపతి నేతృత్వంలోజిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన బీసీ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆత్మీయఅభినందన సభ,సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీతీన్మార్ మల్లన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ,రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ప్రభుత్వంపై,అధికార పార్టీ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.జనగామ జిల్లాలో ఉన్న సుమారు రెండు వేల ఆటోలకు చలాన్లు విధించడం బీసీలపై ప్రభుత్వ దాడిగా అభివర్ణించారు.గొర్ల సంఖ్యపై మాట్లాడిన ప్రభుత్వం,గొల్ల-కురుమలు ఎంత మంది ఉన్నారో చెప్పలేదని విమర్శించారు.రాబోయే జనగామ మున్సిపల్ ఎన్నికల్లో బీసీ జేఏసీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ప్రభుత్వం బీసీల కోసం రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి,కేవలం రూ.11 వేల కోట్లు మాత్రమే కేటాయించి, అందులో రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని ఆరోపించారు.బీసీలకు రాజ్యాధికారం తీసుకురావడమే తన లక్ష్యమని,పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదని తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ కమిటీ సభ్యులు మంగంపల్లి రాజు, జాయ మల్లేష్,పండుగ హరీష్ ముదిరాజ్,పాశం శ్రీశైలం,కట్ల సదానందం,నిమ్మల కుమారస్వామి యాదవ్, దూడల సిద్దయ్య గౌడ్, అవినాష్,రేఖా రాజు,మౌనిక యాదవ్,గంగాభవాని, కొలిపాక నరసింహులు, కొండయ్య యాదవ్,గట్టయ్య యాదవ్,పిట్టల సురేష్,కౌశిక్, చౌదర్పల్లి శేఖర్,చిర్ర వీరస్వామి,సింగిరి ప్రశాంత్ యాదవ్,చింతకింది మల్లేష్, దిగోజు సాంబయ్య,గన్ను కార్తీక్,ఆసర్ల సుభాష్,రమేష్ గౌడ్,పులిగిల్ల శివ యాదవ్,ఎదునూరి మదర్ తదితరులు పాల్గొన్నారు.




## ఓదెలసర్పంచులఫోరంఅధ్యక్షులుగా పిట్టల రవికుమార్ ఏకగ్రీవంగా

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలంలో గ్రామాల సర్పంచుల ఫోరం ఏర్పాటు లక్ష్యంగా ఆదివారం పోత్కపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్లో మండల స్థాయి సర్పంచుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశానుసారం ఏర్పాటు చేయగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి హాజరయ్యారు.ఓదెల మండలంలో మొత్తం 22 గ్రామ సర్పంచులు ఉండగా, ఈ సమావేశానికి 17 మంది సర్పంచులు హాజరై ఫోరం ఏర్పాటుకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఫోరం అధ్యక్షుడి ఎంపికతో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఓదెల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా పిట్టల ఏలయ్యపల్లె గ్రామ సర్పంచి పట్టల రవికుమార్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం ప్రధాన కార్యదర్శిగా గోలి లింగారెడ్డి, కోశాధికారిగా గంగిశెట్టి ప్రభాకర్ను ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా అంబాల సారమ్మ, గుగులోతు నిమ్మ నాయక్, కార్యదర్శులుగా రంగు మల్లేష్, తంగెళ్ల సరంహరెడ్డి, చిట్ల రమేష్లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో సర్పంచుల ఫోరం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నూతన కార్యవర్గానికి సమావేశంలో పాల్గొన్న సర్పంచులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## దొంతి గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 18 : మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి గ్రామంలో స్వచ్ఛత దొంతి కార్యక్రమాన్ని ఆదివారం ఉత్సాహంగా గ్రామ సర్పంచ్ నీరుడి మౌనిక మురళీకృష్ణ, ఉప సర్పంచ్ భవన గారి శ్రీనివాస్, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో, స్వచ్ఛత దొంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.గ్రామ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రధాన విధులను శుభ్రం చేశారు. మురికి కాల్వలో పేరుకుపోయిన పుడికను తొలగించి చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తూ స్వచ్ఛ భారత్ నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడమే తమ లక్ష్యమని, ఈ సేవా కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని యువకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనారోగ్యాల బారిన పడకుండా గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎద్దు అరవిందు ఆకస్మిత మృతి విద్యార్థి ఉద్యమానికి తీరని లోటు




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మృతి చెందిన అరవిందు పార్థివదేహానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అలాగే సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళి అతని పార్థివ దేహానికి పూలమాలలు వేసి సంతాపం ప్రకటించి నివాళులు అర్పించడం జరిగింది . వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎద్దు అరవింద్ బచ్చన్నపేట మండలంలో విద్యార్థులు ఎదుర్కొన్నటువంటి సమస్యలపై అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్మించారని విద్యార్థుల సమస్యలపై పెండింగ్ స్కాలర్షిప్లపై హాస్టల్లో వసతులపై పాఠ్యపుస్తకాల పంపిణీకై జూనియర్ కాలేజీ ఏర్పాటు కొరకై ఉద్యమాలు నిర్మించారని అన్నారు ఆయనచనిపోవడం విద్యార్థి ఉద్యమానికి తీరనిలోటు అన్నారుఆయన ఆశయాలను ముందుకు తీసుపోతామణి అదే విధంగా విద్యార్థి ఉద్యమాలలో విద్యార్థులు యువకులు ముందుండాలని అన్నారు వారి కుటుంబానికి సిపిఎం మండల కమిటీ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మండల కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాత్విరెడ్డి నస్రీన్ మండల కార్యదర్శి దండుగుల మురళి కృష్ణ నాయకులు సాగర్ ప్రదీప్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## మరికల్ గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షుడుగా దొర్తలి గోపాల్

ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల పరిధిలోని మరికల్ గ్రామంలో ఆదివారం గ్రామ బీజేపీ కమిటీ ని ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గ్రామ బీజేపీ పార్టీ అధ్యక్షులు దొర్తలి గోపాల్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులు తుమ్మ చెన్నకేశవులు,రవితేజ, గ్రామ ప్రధాన కార్యదర్శి నడిమింటి మల్లేష్, కార్యదర్శి మంగలి రాజేశ్వర్,కార్యదర్శి వివేక్, కోశాధికారి తుమ్మ సాయి, సలహాదారులు గడ్డం పురుషోత్తం, చిన్న మల్లికార్జున్, బడికల వేణు, ప్రచార కార్యదర్శి సెగవంటి ప్రసాద్.సభ్యులు పృథ్వి,చరణ్, శ్రీనివాసులు,మురళి చారి, గడ్డం శివ, తుమ్మ ఆనంద్, బ్యాగరి చరణ్, గణేష్, పాల్గొనడం జరిగింది.

# అన్నదానం మహా పుణ్యకార్యం...

## అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం:అమావాస్యను పురస్కరించుకొని జిల్లా విశ్వనాథం, జిల్లా దమయంతి జ్ఞాపకార్థం మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని బచ్చన్నపేట మండలంలోని ఆర్య వైశ్య భవన్?లో ఘనంగా జిల్లా రాజేశ్వర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా రాజేశ్వర్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అన్నదానం మహా పుణ్యకార్యమని, దీనివల్ల ఆత్మసంతృప్తి కలుగుతుందని అన్నారు. అన్న ప్రసాదాన్న కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సందీప్, దొంతుల ప్రవీణ్ ,పిన్న రమేష్, సిరిపురం రాజేశం, దొంతుల సోమలింగం, జిల్లా నర్సింగరావు, బెజ్జల వీరేశం ,దొంతుల వీరయ్య, కొత్తపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.